



ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న చంద్రబాబు

చిత్తూరును విద్యాకేంద్రంగా మారుస్తా

వర్సిటీయే కాదు.. ప్రతిష్ఠాత్మక కాలేజీలూ తెస్తా

- అడవిపల్లె రిజర్వాయర్ నుంచి నగరానికి నీళ్లు
- ఇక్కడే చివరి మీటింగ్ పెట్టాలనుకుని వచ్చా
- స్మగ్లర్లకు నేను భయపడాలా..?
- ఎన్నికల ప్రచార ముగింపు సభలో చంద్రబాబు

కుప్పంలో కేజీ బంగారమిచ్చినా వైసీపీకి ఓటేయరు

నా కుప్పంలో ఎక్కడ చూసినా కేజీఎఫ్ తరహాలో క్వారీలను తవ్వేసి రూ.వేల కోట్లను దోచుకున్నారు. ఇన్నాళ్లు ఇదంతా నాకే తెలీదు. కుప్పంలో ఓటుకు రూ.10 వేలు ఇస్తున్నారంట. అక్కడి ప్రజలకు కేజీ బంగారమిచ్చినా వైసీపీకి ఓటేయరు.

జగన్ స్మగ్లర్‌కు సీటిచ్చాడు

చిత్తూరు వైసీపీ అభ్యర్థి ఎర్రచందనం స్మగ్లర్. అతడు జైల్లో ఉండాలి. జగన్ స్మగ్లర్లకు సీటిచ్చి జిల్లా మొత్తం దోచుకుందాం అనుకుంటున్నాడు. ఇక్కడ మా వాళ్లను బెదిరిస్తున్నాడంట. బెదిరిస్తే భయపడతామా. నేను అనుకుని ఉంటే ఎప్పుడో ఎక్కడికో పోయేవాడు. దోచుకున్న డబ్బుల్లో రూ.2 వేలు పంపిణీ చేసేందుకు జగన్, పెద్దిరెడ్డి, స్మగ్లర్ కుట్ర చేశారు.

చిత్తూరు, మే 11 (ఆంధ్రజ్యోతి): 'జిల్లా విభజన తర్వాత యూనివర్సిటీలన్నీ తిరుపతిలో ఉండిపోయాయి. జిల్లాలో ద్రవిడ వర్సిటీనే ఉంది. ఇక్కడ వర్సిటీనేకాదు ప్రతిష్ఠాత్మక కాలేజీలను నెలకొల్పి చిత్తూరును విద్యా కేంద్రంగా మారుస్తా' అని టీడీపీ అధినేత చంద్రబాబు అన్నారు. చిత్తూరు నగరం మురకంబట్టు సర్కిల్ వద్ద శనివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార ముగింపు సభలో ఆయన ప్రసంగించారు. ఆయన మాటల్లోనే..

చిత్తూరు సభతో కొండంత ధైర్యం వచ్చింది

నాకు జన్మనిచ్చిన జిల్లా.. రాజకీయ ఓనమాలు నేర్పించిన జిల్లా.. చిత్తూరు. సామాన్యుడిగా, ఎమ్మెల్యేగా, మంత్రిగా, సీఎంగా ఇక్కడ పర్యటించాను. రాష్ట్రమంతటా తిరిగి చివరి మీటింగ్ చిత్తూరులో పెట్టాలనుకుని వచ్చా. చిత్తూరు సభలో పాల్గొన్నాక కొండంత ధైర్యం వచ్చింది. సభ అదరగొట్టింది. రాష్ట్రానికి ఊపునిచ్చింది. ఉమ్మడి జిల్లాలో 14 సీట్లనూ గెలిపించండి. చిత్తూరును అనేక రకాలుగా అభివృద్ధి చేయాలనుంది. మీరంతా ఓటేయకుంటే నేనేమీ చేయలేను.



చంద్రబాబు సభలో మాట్లాడుతున్న దగ్గుమళ్ల, వక్కల గురజాల, సీకే బాబు

చిత్తూరు, పూతలపట్టుల్లో టీడీపీదే గెలుపు

'చిత్తూరులో గెలుపు జగన్మోహన్‌దే. మన వాడు పోగలుగుతాడా అనుకున్నాను. కానీ అందర్నీ కూడగట్టుకుని కురుక్షేత్ర యుద్ధానికి సిద్ధమైపోయాడు. కౌరవ వధ తప్పదు' అని చంద్రబాబు గురజాల గురించి చెప్పినప్పుడు సభికుల నుంచి పెద్దఎత్తున స్పందన వచ్చింది. 'మూడుసార్లు పూతలపట్టులో గెలవకపోయినా.. ఈసారి అక్కడ మురళీమోహన్ పక్కాగా గెలవబోతున్నారు. అలాగే, సమాజ సేవ కోసం రాజకీయాల్లోకి వచ్చిన మాజీ ఐఆర్ఎస్ అధికారి దగ్గుమళ్ల ప్రసాదరావు కూడా చిత్తూరు ఎంపీగా గెలవబోతున్నారు. చిత్తూరు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆరణి శ్రీనివాసులు తిరుపతిలో జనసేన అభ్యర్థి. ఆయన తప్పకుండా గెలుస్తారు' అని చంద్రబాబు పేర్కొన్నారు.

స్థానిక నాయకులకు ప్రశంస

ఉత్సాహంగా, స్వచ్ఛందంగా వచ్చి జగన్మోహన్‌ని గెలిపిస్తానని చెప్పిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే సీకే బాబు అని చంద్రబాబు ప్రశంసించారు. ఈ సందర్భంగా ప్రజలు కేకలు పెడుతూ పెద్దఎత్తున స్పందించారు. ఇక్కడ టీడీపీకి పెద్ద దిక్కు, ఎప్పటి నుంచో పార్టీ కోసం కష్టపడుతున్న సిన్సియర్ కార్యకర్త అంటూ మాజీ ఎమ్మెల్సీ దొరబాబును అభినందించారు. మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్, మాజీ మేయర్ హేమలత, చంద్రప్రకాష్, త్యాగరాజు, బాలాజీ, డీఏ శ్రీనివాస్, బద్రి, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ తదితరులు కష్టపడుతున్నారన్నారు.

పెద్దిరెడ్డి నొక్కిందంతా కక్కిస్తా..

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్ని అక్రమంగా ఏకగ్రీవాలు చేసుకున్నారు. అడ్డుకునేందుకు వస్తున్న నన్ను తిరుపతి ఎయిర్‌పోర్టులో అడ్డుకున్నారు. నేను అనుకుని ఉంటే రోడ్డు మీదకి కూడా రాలేరు. ఇక్కడ పాపాల పెద్దిరెడ్డి ఉన్నాడు. పదవులన్నీ ఆయనకే కావాలి. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి, కాంట్రాక్టర్లు అన్నీ ఆయన కుటుంబానికే. వీళ్లు నొక్కిన డబ్బంతా కక్కిస్తా.

నేను ఉంటే ఇంకా ఎంతో చేసేవాడిని

తిరుపతిని ఎలక్ట్రానిక్ హబ్‌గా మార్చి అనేక పరిశ్రమలు తెచ్చాను. జాతీయ విద్యా సంస్థలూ నా హయాంలోనే వచ్చాయి. చిత్తూరులో అపోలో నాలెడ్జ్ సిటీ నేను పెట్టిందే. నేను ఉంటే అడవిపల్లె రిజర్వాయరు నుంచి చిత్తూరుకు నీళ్లు వచ్చేవి. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేవాడ్ని. వైసీపీ వాళ్లు ఐదేళ్లలో ఓ తట్ట మట్టి ఎత్తలేదు. చుక్క నీరు రాలేదు. జిల్లాలో నీటి ఎద్దడి లేకుండా ప్రతి ఎకరాకు నీళ్లిస్తా.

సభ సక్సెస్

- ఎండను, వర్షాన్ని లెక్కచేయని జనం

చిత్తూరు సభ సక్సెస్ అయింది. చిత్తూరు టీడీపీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపింది. షెడ్యూల్ కంటే గంటన్నర ఆలస్యంగా 4:45 గంటలకు మురకంబట్టు సర్కిల్‌కు చంద్రబాబు చేరుకున్నారు. అంతవరకూ జనం ఎండలోనే వేచి చూశారు. ప్రసంగం చివర్లో వర్షం పడినా కదల్లేదు. టీడీపీ గెలిస్తే అమలు చేసే పథకాలు, అభివృద్ధి.. జగన్ మళ్లీ వస్తే జరిగే ప్రమాదం గురించి చంద్రబాబు వివరించారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌కు వ్యతిరేకంగా ఓ పాటను ప్రసంగం మధ్యలో ప్రజలకు వినిపించారు. దాని గురించి వివరించారు. చివర్లో ఈదురు గాలులు, వర్షం పడినా ప్రసంగం ఆపలేదు. ఐదు నిమిషాలు మాట్లాడారు. 'వర్షం పడుతోంది శుభారంభం. వరుణ దేవుడు దీవిస్తున్నాడు' అని చెప్పారు.



వర్షంలోనూ చంద్రబాబు ప్రసంగం

నేనెప్పుడైనా హత్యా రాజకీయాలు చేశానా?

బాబాయ్‌ని చంపేసి నారాసుర రక్తచరిత్ర అంటూ నింద నా మీద నెట్టేసే ప్రయత్నం చేశారు. ఈ జిల్లా వాడిగా నా గురించి మీకు తెలుసు కదా. ఇన్నాళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడైనా హత్యా రాజకీయాలు చేశానా?

సీఆర్ రాజన్‌కు సముచిత స్థానం

'టీడీపీ జిల్లా అధ్యక్షుడు సీఆర్ రాజన్‌కు ఈసారి ఎమ్మెల్యే సీటివ్వాలనుకున్నాను. కొన్ని కారణాల వల్ల ఇవ్వలేకపోయాను. ఆయనకు సముచిత స్థానమిచ్చే బాధ్యత నాది' అంటూ చంద్రబాబు హామీ ఇచ్చారు. ముందుగా గురజాల జగన్మోహన్, మురళీమోహన్, దగ్గుమళ్ల ప్రసాదరావు, సీఆర్ రాజన్‌తో చంద్రబాబు మాట్లాడించారు.

ముగిసిన ప్రచార హోరు

రేపే పోలింగ్

- పోల్ మేనేజ్మెంట్‌పై పార్టీల దృష్టి
- టీడీపీలో గెలుపుపై జోష్
- కలిసొచ్చిన కూటమి పార్టీలు
- వైసీపీలో చల్లారని అసంతృప్తులు

చిత్తూరు, ఆంధ్రజ్యోతి : జిల్లాను హోరెత్తించిన ప్రధాన రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచారం శనివారం సాయంత్రం ఆరు గంటలతో ముగిసింది. పోలింగ్‌కు ఇక ఒక్క రోజే గడువుంది. దీంతో ప్రధాన పార్టీలు పంపకాలు, పోల్ మేనేజ్‌మెంట్‌పై దృష్టి పెట్టాయి. గత నెల 18న నోటిఫికేషన్ జారీ అయ్యాక అన్ని నియోజకవర్గాల్లోనూ రాజకీయ సమీకరణలు వేగంగా మారాయి. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీల నడుమ ఐక్యత ఏర్పడింది. ఇక, టికెట్ ఆశించి.. రానివారిలో చిన్నపాటి అసంతృప్తులున్నా తొలగిపోయాయి. రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్న లక్ష్యంతో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారు. చివరి రోజైన శనివారం చిత్తూరులో చంద్రబాబు ముగింపు సభ పెట్టడం ఆ పార్టీలో జోష్ నింపింది. జిల్లాలో జరిగిన సభల్లో చంద్రబాబు స్థానికంగా చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించీ హామీలిచ్చారు. వైసీపీ అధినేత జగన్ స్థానికాంశాలను ప్రస్తావించకపోవడంపై ప్రజలతో పాటు వైసీపీ శ్రేణుల్లోనూ అసంతృప్తి నెలకొని ఉంది. మరోవైపు ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత, రాష్ట్ర వ్యాప్తంగా కూటమికి లభిస్తున్న ఆదరణ నేపథ్యంలో జిల్లాలోని టీడీపీలోకి భారీగా వలసలు జరిగాయి.

- కుప్పంలో చంద్రబాబుకు లక్ష మెజారిటీ లక్ష్యంగా నేతలు, శ్రేణులు ముందుకు సాగుతున్నారు. నారా భువనేశ్వరి రెండు రోజులపాటు విస్తృతంగా ప్రచారం చేశారు. అదే సమయంలో వైసీపీలో అంతర్గత విభేదాలతో సతమతమవుతోంది.
- పలమనేరులో నేతలు, కార్యకర్తలతో కలిసి కట్టుగా అమరనాథరెడ్డి ప్రచారం సాగించారు. వైసీపీ అభ్యర్థి వెంకటేగౌడను అవినీతి, ఆక్రమణల ఆరోపణలు, పార్టీలో సమన్వయలేమి, అసమ్మతి వెన్నాడుతున్నాయి.
- నగరిలో గాలి భానుప్రకాష్ అందరినీ కలుస్తూ.. ప్రచారంలో ముందుకు వెళుతున్నారు. మంత్రి రోజాతో విభేదించిన నేతలంతా టీడీపీలో చేరడం ఆయనకు అదనంగా కలిసొచ్చే బలం. ఇక, రోజా సోదరులపై వచ్చిన అవినీతి ఆరోపణలు వైసీపీకి నష్టం కలిగించే అంశాలు.
- చిత్తూరులో కీలక నాయకులంతా ఒక్కటిగా చేరడంతో టీడీపీ బలం రెట్టింపైంది. చంద్రబాబు సభ సక్సెస్‌తో జోష్‌తో ఉన్నారు. ఇక, వైసీపీ అభ్యర్థి విజయానంద రెడ్డి మీద ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులు.. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు జనసేనలోకి వెళ్లడం.. బుల్లెట్ సురేష్ స్తబ్ధుగా ఉండడం ఆందోళన కలిగించే అంశాలు.
- పూతలపట్టులో ఈసారి గెలవాలన్న కసితో టీడీపీ శ్రేణులు పనిచేస్తున్నాయి. సీనియర్ నేతలు, శ్రేణులను మురళీమోహన్ కలుపుకొని వెళుతున్నారు. వైసీపీలో అసంతృప్తులు, ఎమ్మెల్యే ఎంఎస్‌బాబు కాంగ్రెస్‌లో పోటీ చేయడం సునీల్‌కుమార్‌పై తీవ్ర ప్రభావం చూపనుంది.
- జీడీనెల్లూరులోనూ టీడీపీ అభ్యర్థి థామస్ విస్తృతంగా ప్రచారం చేపట్టారు. డిప్యూటీ సీఎం నారాయణస్వామి మీద ఉన్న తీవ్ర వ్యతిరేకత.. ఈయన మేనల్లుడు రమేష్ కాంగ్రెస్ నుంచి పోటీ చేయడం.. వైసీపీ అభ్యర్థి అయిన కృపాలక్ష్మి మీద ప్రభావం చూపిస్తోంది.
- పుంగనూరులో పెద్దిరెడ్డి అరాచకాలు, దౌర్జన్యాలు, విధ్వంసాన్ని టీడీపీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి, శ్రేణులు ప్రజల్లోకి తీసుకెళ్లారు. వైసీపీ అణచివేత ధోరణిపై జనంలోనూ అసహనం ఉంది. ఇక బీసీవై నేత రామచంద్రయాదవ్ కూడా బరిలో ఉన్నారు.
- చిత్తూరు పార్లమెంటులో వైసీపీ ఎంపీ అభ్యర్థి రెడ్డెప్ప డమ్మీ అని, పెద్దిరెడ్డి కాళ్ల దగ్గరి మనిషి అని పేరుంది. టీడీపీ అభ్యర్థి దగ్గుమళ్ల ప్రసాదరావు చదువుకున్న ఉన్నత అధికారి కావడంతో దళితులు టీడీపీ వైపు ఆకర్షితులవుతున్నారు.

పంపకాలపై దృష్టి

ప్రభుత్వ వ్యతిరేకత, అసంతృప్తుల నేపథ్యంలో వైసీపీ తాయిలాలపైనే దృష్టి పెట్టింది. కుప్పంలో ఏకంగా రూ.4 వేలు చొప్పున పంపిణీ చేశారు. చిత్తూరు, పలమనేరులో ఇరుపార్టీలూ రూ.2 వేలు చొప్పున పంపిణీ చేస్తున్నారు. పుంగనూరులో వైసీపీ అధికంగా రూ.3 వేలు చొప్పున ఇస్తోంది. పూతలపట్టు, జీడీనెల్లూరు ప్రాంతాల్లో ఏరియాను బట్టి రూ.వెయ్యి నుంచి రూ.1500 వరకు ఇస్తున్నారు. కాగా, పొరపాటున ఎవరైనా ఓ ఇల్లు మిస్ అయిపోతే, పంపిణీ చేసిన వ్యక్తి ఇంటికెళ్లి మరీ ఓటు డబ్బులివ్వమని చాలాచోట్ల జనం డిమాండు చేస్తున్నారు.

విజయం మనదే!

● అప్రమత్తంగా ఉండండి ● 90 శాతం పోలింగ్ కావాలి
● ఓటర్లకు వైసీపీ అరాచకాలు గుర్తు చేయండి
● కుప్పం టీడీపీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

కుప్పం, మే 11: 'ఏమాత్రమూ అజాగ్రత్తగా ఉండొద్దు. పోలింగ్ బూత్ దాకా ఓటరును రప్పించి ఓటేయించే బాధ్యత మీరు తీసుకోండి. విజయం మనదే. అధికారంలోకి వచ్చాక ప్రజలకేం కావాలో, మీకేం చేయాలో అన్నీ చూసుకునే బాధ్యత నాది.' అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పోలింగు నిర్వహణ గురించి, పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన విధానం గురించి ఆయన శనివారం సాయంత్రం తిరుపతి నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా నిర్దేశించారు. 'ఐదేళ్లపాటు ఎన్నో అవమానాలు భరించాం. నా నియోజకవర్గంలో నా మనుషులపైనా, నా ప్రజలపైనా ఎన్నో అరాచరాలు చేశారు ఈ వైసీపీ నాయకులు. పాపాల పెద్దిరెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు, మైనింగ్ ఇసుక దోపిడీలు యధేచ్ఛగా సాగాయి. వీటన్నింటికీ విరుగు ఈ ఎన్నికలు. రాబోయేది మన ప్రభుత్వమే. ధైర్యంగా ఉండండి. పోలింగ్ బూత్‌లను కాపలా కాయండి. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా ఇప్పుడు చాలా మార్పు కనిపిస్తోంది. ఎన్డీయే కూటమితో సహా మనకు అన్నీ కలసి వచ్చాయి. మీరు చేయాల్సింది ఒకటే. ప్రతి ఓటరునూ కలవండి. వైసీపీ అరాచకాలను గుర్తు చేయండి. టీడీపీకే ఎందుకు ఓటేయాలో, మన పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారికి జరిగే మేలు ఏమిటో వివరించండి. ఓటరును బూత్ దాకా తీసుకొచ్చి ఓటేయించే బాధ్యత మీరు తీసుకోండి. మన నియోజకవర్గంలో 90 శాతం పోలింగ్ జరగాలి. లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యాన్ని చేరుకోవాలి. అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరినీ వొదిలిపెట్టే ప్రసక్తే లేదు. మీరు మరచిపోయినా, నేను మరచిపోలేదు. ఈ పాపాల పెద్దిరెడ్డి బయటకు రావాలంటే భయపడాలి. వైసీపీ దుర్మా ర్గులను ఏం చేయాలో, ఎలాంటి పనిష్మెంట్ ఇవ్వాలో నాకు తెలుసు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం జమిలిగా అమలు చేస్తాను. దేనికి ఏం చేయాలో నాకిప్పటికే స్పష్టత వచ్చింది. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఫలితం దక్కుతుంది. కార్యకర్తల్ని చూసుకునే బాధ్యత నాది. ఇక మిగిలింది ఒక్కరోజే కష్టపడండి. ఫలితం అద్భుతంగా ఉంటుంది. పోలింగ్ సందర్భంగా ఎక్కడ అవాంతరం జరిగినా వెంటనే నా దృష్టికి తెండి. కేంద్ర ఎన్నికల కమిషన్‌తో మాట్లాడి తప్పు జరిగి ఉంటే చర్యలు తీసుకునేలా చూస్తాను. బెస్టాఫ్ లక్' అని చంద్రబాబు ముగించారు.

మద్యం నిల్వ ఉంచిన వైసీపీ నేతపై కేసు నమోదు

వి.కోట, మే 11: మద్యం నిల్వ ఉంచినందుకు మండలంలోని క్షీరసాగరానికి చెందిన వైసీపీ నేత జయరామిరెడ్డిపై వి.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. మల్బరీ షెడ్డులో 12 కేసుల కర్ణాటక మద్యం దాచి ఉంచగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న పట్టుకున్న విషయం విదితమే. ఆమె ఫిర్యాదు మేరకు జయరామిరెడ్డిపై వి.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శనివారం వైసీపీ నిర్వహించిన ర్యాలీకి కార్యకర్తలతోపాటు ప్రజలు తరలివెళ్లాలని ఆయన బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

వి.కోట నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న చిన్నశ్యామకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. దాసార్లపల్లె నుంచి గోనుమాకులపల్లెకు ద్విచక్ర వాహనాల్లో మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరు వైసీపీకి చెందిన వారిగా గుర్తించారు. కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

మూతపడిన మద్యం దుకాణాలు



కొత్తఇండ్లులో మద్యం దుకాణాన్ని మూసివేసిన ఎస్ఈబీ ఎస్ఐ సందీప్, సిబ్బంది

పుంగనూరు, మే 11: సార్వత్రిక ఎన్నికల కోసం పుంగనూరు నియోజకవర్గంలోని 26 మద్యం దుకాణాలకు ఎస్ఈబీ సీఐ భాగ్యలక్ష్మి, ఎస్ఐ సందీప్ శనివారం సాయంత్రం మూతవేసి సీల్ వేశారు. ఎన్నికల అధికారి మధుసూదన్‌రెడ్డి, తహసీల్దార్ శివయ్య ఆదేశాల మేరకు పుంగనూరు, చౌడేపల్లె, సోమల, సదుం, పులిచెర్ల, రొంపిచెర్ల మండలాలతో బాటు సర్కిల్ పరిధిలోని పెద్దపంజాణి మండలాల్లోని 26 మద్యం షాపులను మూసివేశారు. పోలింగ్ అనంతరం 13వ తేదీ సాయంత్రం 6గంటలకు వైన్‌షాపులు తెరుస్తారని తహ సీల్దార్ తెలియజేశారు. ఎన్నికల సందర్భంగా 144 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.

టీడీపీలో చేరిన ముస్లిం కుటుంబాలు



రామకుప్పం, మే 11: రామకుప్పంలోని ఇందిరానగర్‌కు చెందిన 20 మంది ముస్లిం కుటుంబాల వారు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మండల పార్టీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మునస్వామి వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బీసీ సెల్ కార్యదర్శి పత్ర నారాయణ, నాయకులు నందారెడ్డి, సలాంసాబ్, హనీఫ్, అక్బర్‌సాబ్, రామకృష్ణప్ప, అవినాష్, మంజునాథ్, మనోహర్, నయాజ్ పాల్గొన్నారు.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములకు ఎసరు



ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను తగులబెడుతున్న ఎమ్మెల్సీ కంచర్ల, పీఎస్ఎం తదితరులు

కుప్పం, మే 11: ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో ప్రజల భూములు కాజేసేందుకు జగన్ కుట్ర పన్నాడని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎస్.మునిరత్నం ఆరోపించారు. ఈసారి పొరపాటున జగన్ అధికారంలోకి వస్తే ప్రజల భూమి ప్రజలకు కాకుండా పోతుందని హెచ్చరించారు. స్థానిక పార్టీ కార్యాలయం ఆవరణలో శనివారం వారు, పార్టీ శ్రేణులతో కలసి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ప్రతులను తగులబెట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటాడుతూ వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి, రాష్ట్రాన్ని రుణాంధ్ర ప్రదేశ్‌గా మార్చేసిందన్నారు. ఇక ప్రభుత్వ ఆస్తులేవీ తాకట్టు పెట్టడానికి మిగలక పోవడంతో ప్రజల ఆస్తులపై కన్నేసిందన్నారు. ప్రజల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుని అసలు పత్రాలను తనవద్ద పెట్టుకుని ప్రజలకు జిరాక్స్ పత్రాలను ఇవ్వడానికి చూ స్తోందన్నారు. ఒరిజినల్ పత్రాలు జగన్ వద్దే ఉంటాయని, అప్పుడు మన ఆస్తులమీద మనకు హక్కు ఉండదని హెచ్చరించారు. ప్రభుత్వం ఇష్టాను సారం ప్రజల భూములను తాకట్టు పెట్టుకోవడానికి ఈ చట్టం వెసులుబాటు కల్పిస్తుందన్నారు. కనీసం న్యాయస్థానాలకు వెళ్లడానికి కూడా అవకాశం ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు. ఉమ్మడి ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఈ చట్టాన్ని రద్దు చేస్తామన్నారు. సైకిల్ గుర్తుపై ఓటేసి చంద్రబాబును లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించి ప్రజలు ఎవరి భూములను వారు కాపాడుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మున్సిపల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, నాయకులు శాంతారాం, రామచంద్ర, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

వెంకటేగౌడకు ఓటేస్తే... దోపిడీకి అవకాశం ఇచ్చినట్లే

పలమనేరు ఎమ్మెల్యేపై కోలార్ జిల్లా బీజేపీ నేత ఫైర్



జనార్దన్‌నాయుడు

శాంతిపురం, మే 11 : అక్రమార్కుడు, అవినీతి పరుడు అయిన పలమనేరు వైసీపీ ఎమ్మెల్యే వెంకటేగౌడకు ఓట్లేస్తే... దోపిడీకి అవకాశం ఇచ్చినట్లేనని కోలార్ జిల్లా బీజేపీ నేత జనార్దన్ నాయుడు విమర్శించారు. శనివారం శాంతిపురం మండల సచివాలయం ఎదుట ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడారు. కోలార్ జిల్లా కేజీఎఫ్ తాలూకా పెద్దకంబిలి గ్రామానికి చెందిన తాను కొలమాసనపల్లె పంచాయతీ ఎర్రగొండపల్లె గ్రామ సమీపంలో మాదిగబండ వద్ద ఉన్న క్రషింగ్ క్వారీని 2019 జనవరిలో పలమనేరు చెందిన కేశవులు నాయుడు వద్ద నుంచి కొనుగోలు చేశానన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే వెంకటేగౌడ దౌర్జన్యంగా అక్రమించుకున్నాడన్నారు. తనను బెదిరించి అగ్రిమెంట్లు రాసుకుని కొంత నగదు ఇచ్చి మిగిలిన డబ్బులకు చెక్కులు ఇచ్చారని గుర్తు చేశారు. అందులో ఒక చెక్ బౌన్స్ కేసులో కేజీఎఫ్ కోర్టుకు తిరుగుతున్నారని వివరించారు. క్వారీలో కోట్లు సంపాదించి ప్రభుత్వానికి పన్నులు కట్టక పోవడంతో అధికారులు తనకు నోటీసులు పంపుతున్నారన్నారు. క్రషింగ్ క్వారీని అక్రమంగా నడుపుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. క్వారీతో పాటు ఇసుక, దందా, భూ దందాలకు పాల్పడే వ్యక్తిని ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపిస్తే దోపిడీకి అవకాశం ఇచ్చినట్లేనని ఆయన తెలిపారు. అందుకుని ప్రజలు ఆలోచన చేసి మంచివారిని ఎన్నుకో వాలని కోరారు. అలాగే కుప్పం ప్రజలు చంద్ర బాబును ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు.

చంద్రబాబుతోనే కుప్పం అన్నిరంగాల్లో అభివృద్ధి



గౌనివారి శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరిన వెంకటేసుపురం గ్రామస్తులు

శాంతిపురం, మే 11 : చంద్రబాబు మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే కుప్పం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సురేష్‌బాబు, మండల అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు, మాజీ ఎంపీపీ ఉదయకుమార్ నాయుడు, మాజీ మండల అధ్యక్షుడు విజయరామిరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చివరిరోజు శనివారం మండలంలో ముమ్మర ప్రచారం చేపట్టారు. కడపల్లె గ్రామ పంచాయతీలో వడ్డెర్ల సంఘం తరపున కార్లతో, ద్విచక్ర వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటేసుపురం గ్రామానికి చెందిన వెంకటేష్, వల్లెమ్మ కుటుంబ సభ్యులు యూనిట్ ఇన్‌చార్జి పెద్దన్న సహకారంతో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు సమక్షంలో టీడీపీలో చేరారు. ● రాళ్లబూదుగూరు, కర్లగట్ట, మొరసనపల్లె, మఠం, సొన్నేగానిపల్లె, దండి కుప్పం, శవరామపురం తదితర పంచాయతీలలో టీడీపీ నేతలు ప్రచారం చేశారు. దౌర్జన్యాలు పోయి ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి బాబుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చంద్రశేఖర్, మంజునాథ్, దొరస్వామి, జయరామిరెడ్డి, మణి, కోళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒక్క అవకాశమివ్వండి

● పాడి, మామిడి రైతులకు అండగా ఉంటా
● బీసీవై పార్టీ అధినేత బోడే రామచంద్రయాదవ్



చౌడేపల్లెలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

పుంగనూరు/ చౌడేపల్లె/ సోమల/ రొంపిచెర్ల, మే11: పుంగనూరు అంటేనే అరాచకం, దౌర్జన్యం, రౌడీలు, గూండాలు ఉన్నారనే చెడ్డపేరును తొలగించి అభివృద్ధి చేయడానికి ఎమ్మెల్యేగా తనకు ఓ అవకాశం ఇవ్వాలని బీసీవై పార్టీ అభ్యర్థి బోడే రామచంద్రయాదవ్ కోరారు. శనివారం పుంగనూరు కట్టమీద నుంచి నగిరి పాల్యెస్, బజారువీధి, తూర్పుమొగసాల, ఎంబీటీరోడ్డు, ఇందిరాసర్కిల్, ప్రైవేటుబస్టాండ్ ఎన్టీఆర్ సర్కిల్ వరకు బీసీవైపీ స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. అలాగే చౌడేపల్లె, సోమల, సదుం, కల్లూరు, పులిచెర్ల, రొంపిచెర్ల క్రాస్, రొంపిచెర్ల వరకు ర్యాలీ నిర్వహించి సభల్లో ఆయన ప్రసంగించారు. సదుంలో ఆయన మాట్లాడుతూ పుంగనూరులో దౌర్జన్యాలు, భూ కబ్జాలు, దాడులపై ఐదేళ్లుగా తాను రాజీలేని పోరాటం చేస్తున్నానని గుర్తుచేశారు. తనపై, తన అనుచరులపై తప్పుడు కేసులతో వేధిస్తున్నారని తెలియజేశారు. తనను గెలిపిస్తే ప్రతి మండలంలోనూ ఒక పాల డెయిరీ, పాడి రైతులకు తన సొంత నిధులతో ఒక ఆవును ఉచితంగా ఇస్తానన్నారు. పతంజలి వంటి పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని, మామిడి పల్ప్ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు చెరుకు రైతు గుర్తుపై ఓటు వేయాలని అభ్యర్థించారు. చిత్తూరు ఏఎస్పీ ఆరీఫుల్లా, డీఎస్పీ మహబూబ్ బాషా, సీఐలు రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి, ట్రైనీ ఐపీఎస్ ఎస్పీలు ఇద్దరు, అధిక సంఖ్యలో సీఐలు, ఎస్ఐలు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

ఎలక్షన్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు ప్రారంభం



ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికోసం వేసిన షామియానాలు

కుప్పం, మే 11: కుప్పంలో ఎన్నికల ప్రచార హోరు ముగిసింది. శనివారం సాయంత్రానికి రాజకీయ పార్టీల శ్రేణులు మైకులు, కరపత్రాలు, జెండాలు ఎక్కడివక్కడ పడేసి సైలెంట్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. దీనికి సమాంతరంగా ఇదే సాయత్రం నుంచి నియోజకవర్గ ఎన్నికల అధికారి జి.శ్రీనివాసులు నేతృత్వంలో డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఏర్పాట్లు మొదలై పోయాయి. కుప్పంలోని ఎంఎఫ్‌సీ ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిస్ట్రిబ్యూషన్ కేంద్రంగా ఎంపిక చేసి అక్కడే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల సిబ్బంది కోసం ప్రత్యేకంగా షామియానాలు వేసి, కుర్చీలు, బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కాలేజ్‌లోని స్ట్రాంగ్ రూంలోనే ఈవీఎంలను భద్రపరిచి ఉన్నారు. ఎన్నికల సిబ్బంది మొత్తం ఆదివారం ఉదయానికి డిస్ట్రిబ్యూషన్ కేంద్రానికి చేరుకుంటారు. ఎన్నికల సరంజామా తీసుకుని అదేరోజు సాయంత్రానికి వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లకు బయలుదేరి వెళ్తారు. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటలదాకా పోలింగ్ జరుగనుంది.

ఓటర్లు... అధికారులు.. కేంద్రాలు

నియోజకవర్గంలో మొత్తం 2,23,104 మంది ఓటర్లు నమోదయ్యారు. వీరికోసం నియోజకవర్గ వ్యాప్తంగా 243 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఇందులో 58 పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించి అక్కడ తగిన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఎన్నికల నిర్వహణకోసం ఆర్వో కాకుండా 24 మంది ఎక్టొరల్ ఆఫీసర్లను నియమించారు. వీరుగాక పీవోలు, ఏపీవోలు, ఏపీవోలను ఆయా పోలింగ్ కేంద్రాల్లో విధుల నిర్వహణకు ఇప్పటికే నియమించారు. శాంతిభద్రతల నిర్వహణకోసం ఇప్పటికే 949 మంది విధులు నిర్వహిస్తున్నారు. పోలింగ్ రోజున వెబ్ కాస్టింగ్ కూడా జరుగనున్నందన కేంద్ర బలగాలతో పాటు సాయుధ బలగాలు మరింతగా పెరగనున్నాయి.

ముగిసిన ప్రచారాలు.. పంపకాల్లో బిజీబిజీ

పుంగనూరు, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తున్న రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి మద్దతు దారులు చేసిన ప్రచారాలు శనివారం సాయంత్రానికి ముగిశాయి. ఈ నెల 13వ తేదీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 48 గంటల ముందే సభలు, సమావేశాలకు అనుమతులు ఉండవు. కాగా అధికార వైసీపీ పథకాలు, అభివృద్ధి గురించి చెబుతూ ప్రచారాలు సాగించింది. తెలుగుదేశం, కాంగ్రెస్, బీసీవై పార్టీ, ఎస్డీపీఐలు మాత్రం పుంగనూరులో అరాచకాలు, దౌర్జన్యాలే ప్రచార అస్త్రాలుగా చేసుకుని వారి మ్యానిఫెస్టోలతో ప్రజలను కలిసి మద్దతు కోరాయి. తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామ చంద్రారెడ్డికి మద్దతుగా రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రెండు మార్లు, చంద్రబాబు ఒక్కసారి ఎన్నికల ప్రచారం చేశారు. వైసీపీ అభ్యర్థి పెద్దిరెడ్డికి మద్దతుగా సదుం, పులిచెర్ల మండలాల్లో సీఎం జగన్ ఒక్కసారి రోడ్‌షో నిర్వహించగా వారి అనుచరులు ప్రచారాలు సాగిస్తున్నారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు బోడే రామచంద్రయాదవ్ రోడ్‌షోల ద్వారా, వారి కుటుంబీకులు, అనుచరులు ఇంటింట ప్రచా రాలు చేశారు. మిగిలిన అభ్యర్థులు కూడా ప్రచారాలు సాగించారు. ప్రస్తుతం ఓటర్లకు తాయిలాల పంపిణీలో బిజీబిజీగా ఉన్నారు.

మీ ఓటు.. మీ స్వరం.. తప్పనిసరిగా ఓటేద్దాం

చిత్తూరు కలెక్టరేట్, మే 11: ఈనెల 13వ తేదీ జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వరం వినిపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ కోరారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో ఎన్నికల పరిశీలకులతో కలసి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ర్యాండమైజేషన్ మూడో విడత ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసిందన్నారు. ఆ తర్వాత నుంచి 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 5-6 మందితో ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చన్నారు. బయటి జిల్లాల వారు ఉండొద్దని ఆదేశించారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు స్లిప్‌తోపాటు ప్రభుత్వం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయాలని సూచించారు. సిబ్బంది ఆదివారం ఉదయం 7 గంటలకు వారికి కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు కైలాష్ వాంఖే, షాదిక్ అలామ్, శంకర్ ప్రసాద్ శర్మ, డీఆర్వో పుల్లయ్య, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ మోడల్ అధికారి శివయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు సురేంద్రకుమార్ (టీడీపీ), అట్లూరి శ్రీనివాస్ (బీజేపీ), ఉదయ్‌కుమార్ (వైసీపీ) తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు ఆదేశిస్తే గానీ ర్యాలీకి అనుమతి ఇవ్వలేదు..!

పుంగనూరు, మే 11: హైకోర్టు ఆదేశిస్తే గానీ ర్యాలీకి అనుమతి ఇవ్వలేదని అది కూడా పలు ఆంక్షలతో ఇచ్చారని బీసీవై పార్టీ అధినేత రామచంద్రయాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం రాత్రి ఆయన మాట్లాడుతూ తమకు 11వ తేదీ ఉదయం, సాయంత్రం ర్యాలీకి అనుమతి ఇవ్వాలని చాలా రోజుల క్రితం ఆర్వోకు విన్నవించినా కాలయాపన చేశారన్నారు. దీంతో ఈనెల 8వ తేదీ హైకోర్టును ఆశ్రయించానన్నారు. ఆ మేరకు కోర్టు ఆదేశాలతో పుంగనూరు నుంచి రొంపిచెర్ల వరకు ఉదయం ర్యాలీ, సాయంత్రం పుంగనూరు టౌన్‌లో ర్యాలీ ఇవ్వాలని కోరామని తెలిపారు. అయితే సాయంత్రం బందోబస్తు ఇవ్వలేమని సీఐ రాఘవరెడ్డి నిరాకరించారని తెలిపారు. కానీ తమ ర్యాలీ జరగకుండా ఉద్దేశపూర్వకంగా వైసీపీకి ఒకే రోజు రెండు ర్యాలీలకు అనుమతులు ఇచ్చారని పేర్కొన్నారు. రొంపిచెర్ల నుంచి పీలేరు, మదనపల్లె మీదుగా పుంగనూరుకు తిరిగి వచ్చే రూట్‌ను ఆంక్షలు పెట్టి ఇచ్చారని, అధికార పార్టీకి మాత్రం ఆంక్షలు లేకపోవడం దారుణ మన్నారు. సీఐలు రాఘవరెడ్డి, కృష్ణారెడ్డి మరి కొందరు అధికారులు అధికారపార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్నారని వీరిపై ఈసీకి ఫిర్యాదులు చేశామని స్పష్టంచేశారు.

'వైసీపీ తప్పుడు ప్రచారాలు నమ్మొద్దు'

పలమనేరు, మే11 : వైసీపీ తప్పుడు ప్రచారాలను ముస్లిం మైనా రిటీలు నమ్మవద్దని పలమనేరు మాజీ సదర్ జేఎఫ్‌టీ జాఫర్, పలమ నేరు లారీఓనర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు జిలాని, చిత్తూ రు పార్లమెంట్ టీడీపీ మైనారిటీ కన్వీనర్ ఖాజాపీర్ కోరారు. శనివారం స్థానిక టీడీపీ కార్యాలయంలో వారు మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు ఎప్పుడూ ముస్లింలకు అండగా ఉంటారని తెలిపారు. వైసీపీని నమ్మి ఓసారి మోసపోయామని మరోసారి మోసపోవ డానికి ముస్లింలు సిద్ధంగా లేరని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటేయాలని కోరారు. మైనారిటీ నాయకులు మాబాషా, సయ్యద్‌బాషా, అహమ్మద్, మస్తాన్ పాల్గొన్నారు.

జాబు కావాలంటే బాబు రావాలి



రొంపిచెర్ల, ఏప్రిల్ 11: నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని పుంగనూరు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సతీమణి చల్లా సుప్రియారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మోటు మల్లెల పంచాయతీ దాసరిగూడెంలో ఆమె ఇంటింటా ప్రచారం చేశారు.

పుంగనూరు రూరల్: టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి సోదరి వీణారెడ్డి పట్టణంలోని మంగళం కాలనీ, కొత్తయిండ్లు, ఎల్ఐసీకాలనీ తదితర ప్రాంతాల్లో ప్రచారం చేశారు.

సదుం ఇన్‌ఛార్జ్ ఎస్ఐగా షేక్ షావలి




సదుం, మే 11: సదుం ఇన్‌చార్జ్ ఎస్ఐగా షేక్ షావలి శనివారం బాధ్యతలు స్వీకరించారు. మం డలంలో ప్రశాంత పోలింగ్‌కు సిబ్బందితో కలిసి పటిష్ట చర్యలు తీసుకుం టానని ఆయన తెలిపారు.

పూర్తయిన నగదు పంపిణీ

సదుం, మే 11: మండలంలో శుక్రవారం రాత్రి ఓటుకు నోటు పంపిణీ చేశారు. నగదు కోసం ఆత్రుతగా ఎదురుచూసిన ఓటర్లు ఇంటింటికీ నగదు అందడంతో స్థిమిత పడ్డారు. కాగా ఎన్నికల నిర్వహణలో భాగంగా శనివారం సాయంత్రం నుంచి పోలింగ్ పూర్తయ్యే వరకు మద్యం దుకాణాలు మూతపడతాయన్న సమా చారంతో దుకాణాల ముందు మందుబాబులు క్యూకట్టారు. దుకాణాలు మధ్యా హ్ననికే మూతపడడంతో మద్యం ప్రియులు తీవ్ర అసహనానికి గురయ్యారు.

స్వేచ్ఛగా ఓటేయండి: ఎస్పీ

చిత్తూరు, మే 11: ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ మణికంఠ చందోలు కోరారు. సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు బ్యాడ్జీలు లేదా గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు తెల్లకాగితంపై ఉండాలని, వాటిపై ఎలాంటి గుర్తులు, అభ్యర్థి పేరు, పార్టీ పేరు ఉండకూడదని సూచించారు.



భారత చైతన్య యువజన పార్టీ
BHARATHA CHAITANYA YUVAJANA PARTY
భారత చైతన్య యువజన పార్టీ
BCY PARTY
చెరకు రైతు గుర్తుకే మన ఓటు
రైతుకి ఓటేద్దాం...భవితకు బాటేద్దాం
ఐదేళ్ళ ఆక్రోశం అణచుకున్న ఆవేశం
ఓటు అనే అస్త్రంగా మన చేతిలోకి
వచ్చింది. ప్రలోభాలకీ, స్వలాభాలకి
లొంగి స్వార్థానికి సాగిలపడతారో,
చెరుకు రైతు గుర్తుకి సాయం
నిలిచి బీసీవైకి జే కొడతారో...
నిశ్చయం మీదే నిర్ణయం మీదే!
వరుస నెం.
అభ్యర్థి పేరు
గుర్తు
బ్యాలెట్ యూనిట్
6
బోడే రామచంద్ర యాదవ్
బోడే రామచంద్ర యాదవ్
పుంగనూరు శాసనసభ నియోజకవర్గం అభ్యర్థి

జన కేతనం



ఒక బీరుపై ఐదేళ్లలో బాదింది రూ.1.80 లక్షలు

టీడీపీ హయాంలో గరిష్ఠంగా ఓ బీరు ధర (మంచి బ్రాండు) రూ.120 వరకు ఉండేది. ప్రస్తుతం బీరు రూ.220. అదీ నాసిరకం బ్రాండ్లు. అంటే రూ.వంద పెరిగింది. రోజుకు ఒక బీరు తాగే వారిపై నెలకు రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేలు, వైసీపీ అధికారంలో ఉన్న ఈ ఐదేళ్లలో రూ.1.80 లక్షలు గుంజేశారు. ఎక్కువ మంది యువకులు బీరు ప్రియులు. రెండు మూడు బీర్లు తాగేవాళ్లూ ఉంటారు. వీరి నుంచి మరింత అదనగా లాగేశారన్న మాట.

ఒక్కో శ్రమజీవి నుంచీ గుంజింది రూ.2.88 లక్షలు

కార్మికులు, కూలీలు.. ఇలా శ్రమ జీవులు ఎక్కువ మంది చీప్‌లిక్కర్ తాగుతుంటారు. టీడీపీ హయాంలో చీప్ లిక్కర్ ఓ క్వార్టర్ బాటిల్ రూ.50 ఉండగా.. ఇప్పుడది రూ.130కు పెరిగింది. అంటే రూ.80 పెంచారు. సగటున రెండు క్వార్టర్ల తాగుతారు. అంటే రోజుకు రూ.160 చొప్పున, నెలకు రూ.4,800, ఏడాదికి రూ.57,60 చొప్పున ఐదేళ్లలో రూ.2.88 లక్షలు అదనంగా జగన్ ప్రభుత్వం గుంజేసింది. రోజువారి కూలి సంపాదన రూ.600 రూ.800 మధ్యలో ఉంటుంది. అందులో సగం ఇలా నాసిరకం మద్యానికే పోతోంది. ఇలా శ్రమజీవుల కష్టాన్నీ దోచేశారు.

మధ్యతరగతినీ వదల్లేదు

మధ్యతరగతి వాళ్లు, ఉద్యోగుల్లోని మద్యం ప్రియులు .. సరదాగా మంచి బ్రాండ్లను సగటున రోజుకో క్వార్టర్ తాగేవాళ్లు ఉన్నారు. బ్లెండర్స్ ప్రైడ్, మ్యాన్షన్ హౌస్, కొరియర్ నెపోలియన్ వంటి బ్రాండ్లను ఎక్కువగా ఇష్టపడతారు. టీడీపీ హయాంలో వీటి ధరలు రూ.220, రూ.120, రూ.160.. చొప్పున ఉండేవి. ఇప్పుడవే ధరలు రూ.300, రూ.220, రూ.280గా ఉన్నాయి. అంటే ప్రతిదాని మీదా సగటున రూ.100 పెరిగింది. రోజుకు వంద చొప్పున నెలకు రూ.3 వేలు, ఏడాదికి రూ.36 వేలు.. ఈ ఐదేళ్లలో రూ.1.80 లక్షలు నష్టపోయారు.

- ఈ మూడు వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఎంత లబ్ధి చేకూర్చిందో గానీ.. ఆ ఇళ్లల్లోని ఒక్కో మందుబాబు నుంచి మాత్రం రూ.లక్షకు పైగా లాగేసింది. ఈ ప్రభుత్వం వారికి చేసిన మేలెంత? చేటెంత? అనేది మందుబాబులు.. వారి కుటుంబాలే చెప్పాలి.

జగనన్న మద్యంతో ఇళ్లు.. ఒళ్లు గుల్ల

● చెప్పిందే రేటు.. ఇచ్చిందే బ్రాండు



అధికారంలోకి వచ్చాక జగన్ తీసుకొచ్చిన మద్యం పాలసీ మందుబాబుల ఇళ్లను.. ఒళ్లను గుల్ల చేస్తోంది. గతానికి భిన్నంగా ప్రభుత్వమే మద్యం దుకాణాలను ఏర్పాటు చేసింది. క్వాలిటీ బ్రాండ్లు కాదని.. కొత్త కొత్త పేర్లతో నాసిరకం మద్యాన్ని తీసుకొచ్చారు. వీటిని 'జే' బ్రాండ్లుగా ప్రతిపక్షాలు విమర్శిస్తుంటాయి. మరోవైపు మద్య వినియోగం తగ్గించేందుకని సాకు చెప్పి.. విపరీతంగా ధరలు పెంచారు. రానున్న 20 ఏళ్లలో మద్యం తాగేవారిపై వచ్చే ఆదాయాన్ని చూపి అప్పు తీసుకొచ్చారు. తాము చెప్పిందే రేటు.. ఇచ్చిందే మద్యం బ్రాండుగా వ్యవహరించారు. అన్ని వర్గాల ప్రజల్లాగే.. మందుబాబులనూ జగన్ బాదేశారు.

జిల్లాలో 113 ప్రభుత్వ మద్యం దుకాణాలు, పది బార్లు, రెండు ఎలైట్ స్టోర్లు ఉన్నాయి. నిత్యం రూ. 2 కోట్ల వరకు మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. ఏడాదికి రూ.700 కోట్లకుపైగా ఆదాయం వస్తోంది. దుకాణాల సంఖ్య తగ్గించిన ప్రభుత్వం ధరలు బాగా పెంచింది. గత టీడీపీ ప్రభుత్వంలో రూ.50 ఉన్న క్వార్టర్ మద్యం సీసా ధర ఏకంగా రూ.150కు పెంచేశారు. ఆదాయం పెంచాలనే ఉద్దేశంతో ఎక్సైజ్ శాఖ కూడా అనధికారికంగా బెల్టు షాపులను ప్రోత్సహించింది. చాలా గ్రామాల్లో చిల్లర దుకాణాలు, టీదుకాణాలు, కూల్ డ్రింక్ షాపుల్లో 24 గంటలూ మద్యం అందుబాటులో ఉంటోంది. వీటి వెనుక వైసీపీ నేతలు ఉన్నారు. వీరంతా మద్యం బెల్టు షాపులను అక్రమార్జనగా ఎంచుకున్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో సేల్స్‌మెన్, సూపర్‌వైజర్లు వైసీపీ నేతలు సిఫార్సు చేసిన వారే కావడంతో బెల్టు షాపులకు కావాల్సినంత మద్యం సరఫరా చేస్తున్నారు. మద్యం దుకాణాలవద్ద సీసీ కెమెరాలు, డిజిటల్ పేమెంట్లు అలంకారప్రాయంగా ఉన్నాయి. మద్యం అమ్మకాలు పెరిగి ప్రభుత్వ ఖజానాకు ఆదాయం సమకూరుతుండటంతో ఎక్సైజ్, ఎస్ఈబీ అధికారులు బెల్టు షాపుల విషయంలో పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కర్ణాటక, తమిళనాడు మద్యం విక్రయిస్తే మాత్రం చర్యలు తీసుకుంటున్నారు.

మద్యపానంపై అవగాహన కార్యక్రమాలేవి ?

మద్యం తాగడం వల్ల తలెత్తే అనర్థాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమలను ప్రభుత్వం చేపట్టలేదు. మద్యానికి బానిసలుగా మారిన వారికోసం.. మద్యం తాగే అలవాటు మాన్పించేందుకు డీ అడిక్షన్ కేంద్రాలు పెట్టలేదు.

- చిత్తూరు సిటీ

ఇదీ చంద్రబాబు మాట

గతంలోలాగే బ్రాండెడ్.. నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తీసుకొస్తాం. ధరలను తగ్గిస్తాం. మందుబాబులకు అవగాహన కార్యక్రమాలతో పాటు డీ అడిక్షన్ సెంటర్లను ప్రారంభిస్తాం.

ఓటెలా అడుగుతున్నావ్ జగన్..!

మూడు విడతల్లో మద్యం దుకాణాలు తగ్గించుకుంటూ పోతాం. మందు ముట్టుకుంటేనే షాక్ కొట్టేలా ధరలు పెంచుతాం. ఆపై పూర్తిగా మద్యాన్ని ఎత్తేస్తాం. మద్యపాన నిషేధం చేశాకే 2024లో ఓట్లు అడగతా.

- ఇది 2019 ఎన్నికల ప్రచారంలో అక్క చెల్లెమలకు ప్రతిపక్ష నేత జగన్ ఇచ్చిన హామీ.

అధికారంలోకి వచ్చాక..: మద్య నిషేధం చేయలేదు. తాము చెప్పింది మద్య నిషేధం కాదని.. నియంత్రణ అంటూ వైసీపీ నేతలు బుకాయించారు. క్షేత్రస్థాయిలో విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు సాగుతున్నాయి. ఎక్సైజ్, ఎస్ఈబీ అధికారులూ అమ్మకాల లెక్కలు చెప్పడం లేదు. టీడీపీ పాలనలో కన్నా ఇప్పుడే ఎక్కువ మద్యం వ్యాపారం జరిగిందనే విషయం బయటపడుతుందనే ఇలా చేస్తున్నారన్న విమర్శలున్నాయి.

జే బ్రాండ్లతో

పేదల బతుకులు ఛిద్రం

ఐదేళ్లలో 12508 మంది కాలేయ బాధితులు

వందలాది మంది మృత్యువాత

● చిత్తూరు రూరల్ మండలానికి చెందిన కస్తూరి భర్త కుమార్ పెయింటర్. వీరికి ఇద్దరు చిన్న పిల్లలు. మద్యానికి బానిసైన కుమార్ రెండేళ్ల కిందట ప్రాణాలు కోల్పోయాడు. దీంతో కుటుంబ పోషణ ఆమెపై పడింది. దీంతో తాపీ కూలిగా పనిచేస్తూ పిల్లలను చూసుకుంటోంది. నాసిరకం మద్యం ఆమె కుటుంబాన్ని రోడ్డున పడేయగా...ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందలేదు.

● గుడిపాల మండలానికి చెందిన రోసి మూడేళ్ల కిందట ప్రేమ వివాహం చేసుకుంది. భర్త శ్యామ్ ప్లంబర్‌గా పనిచేసేవాడు. క్రమేణా శ్యామ్ మద్యానికి బానిసయ్యాడు. లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఆరు నెలల కిందట మృతిచెందారు. వీరికి ఒకటిన్నరేళ్ల పాప ఉంది.

జగన్ ప్రభుత్వంలో వైసీపీ నేతలు సొంత బ్రాండ్లతో మద్యాన్ని తీసుకొచ్చారు. నాణ్యత పాటించకుండా.. నిరుపేదల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. నాసిరకం మద్యానికి బలైపోయిన ఎన్నో కుటుంబాలు నేటికీ తేరుకోలేకపోతున్నాయి. ఒక్క చిత్తూరు నియోజకవర్గంలోనే పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున మరణాలు సంభవించినా వేరే కారణాలను చూపిస్తున్నారు.

ఐదేళ్లుగా కాలేయ, కిడ్నీ వ్యాధితో చికిత్స తీసుకున్న.. తీసుకుంటున్న వారి వివరాలు

సంవత్సరం	బాధితులు
2020	2550
2021	2700
2022	3200
2023	3700
2024 ఇప్పటి	వరకు358
మొత్తం	12508

పెరిగిన కాలేయ బాధితులు

నాసిరకం మద్యం కారణంగా ఆరోగ్యం దెబ్బతిని ఆస్పత్రులుకు వెళ్తున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ఒక్క చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోనే ఐదేళ్లలో 12508 మంది చికిత్స పొందారు. బాధితులు తొలుత జీర్ణకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. ఆపై పేగుల్లో పుండ్లు ఏర్పడుతున్నాయి. చివరిగా కాలేయం దెబ్బతిని మరణాలు సంభవిస్తున్నాయి. నాసిరకం మద్యం తాగినవారిలో సున్నితమైన కాలేయం గట్టిపడి పూర్తిగానిర్వీర్యమవుతోన్న కేసులు ఎక్కువగా వస్తున్నాయి. చికిత్స కోసం వేలాది రూపాయల ఖర్చులతో అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి.

ప్రాణాలు కోల్పోయే ప్రమాదం

'మద్యం తాగడం వల్ల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. కల్తీ, నాసిరకం మద్యం తాగడం వల్ల పేగుల్లో పుండ్లు ఏర్పడుతున్నాయి. ఇలాంటి కేసులు ఇక్కడ చాలానే చూశాను. పుండ్లతో మొదలై క్రమంగా మిగిలిన అవయవాలైన కాలేయం, కిడ్నీ దెబ్బతినడమే కాకుండా గుండె పోటుకు గురయ్యే అవకాశం కూడా ఉంది' అని చిత్తూరు ప్రభుత్వాస్పత్రిలోని ఓ వైద్యుడు తెలిపారు.

- చిత్తూరు రూరల్

సరిహద్దులో 20కిపైగా మద్యం దుకాణాలు

వి.కోట మండలానికి మూడు వైపులా కర్ణాటక సరిహద్దు ఉంది. మన జిల్లాలో ఉన్న డిమాండుతో సరిహద్దుల్లో 20కి పైగా వైన్ షాపులు, బార్లు పుట్టగొడుగుల్లా పుటుకొచ్చాయి. ఆ రాష్ట్రంలోని మూలనున్న దుకాణాలను అధిక ధరలకు కొని.. వాటిని షిఫ్టింగ్ పేరిట వి.కోట సరిహద్దుల్లో ఏర్పాటు చేస్తున్నారు. ఇలా పత్రపల్లె సమీపంలోని కేజీఎఫ్ మార్గంలో రెండు, కుప్పం మార్గంలో దాసార్లపల్లె వద్ద నాలుగు, ఇటుకరాళ్లపల్లె గ్రామీణ మార్గంలో ఓ బార్, గంధారమాకుల పల్లె సమీపంలో ఓ దుకాణం ఉంగా.. ఇటీవల మరో బార్ అండ్ రెస్టారెంట్ ప్రారంభమైంది. ఇక, తోటకనుమ పంచాయతీకి సమీపంలో ముళబాగల్ రోడ్డులో మన సరిహద్దులోనే రెండు బార్లు, మరో రెండు వైన్ షాపులు వెలిశాయి. కొంగాటం పంచాయతీకి ఆనుకుని రాజుపేటరోడ్డులో రెండు మద్యం షాపులు, మూడు బార్ అండ్ రెస్టారెంట్లు నడుస్తున్నాయి.

- వి.కోట

వెల్లువలా కర్ణాటక మద్యం


● బెల్టు షాపులకు డోర్ డెలివరీ
● అధికార పార్టీ అండతో పేట్రేగిపోతున్న మాఫియా

మనకు నాణ్యమైన మద్యం బ్రాండ్లు లేకపోవడం.. అధిక ధరలు.. దీంతో సరిహద్దులోని మందుబాబులు కర్ణాటక మద్యానికి అలవాటు పడ్డారు. దీన్ని ఆసరాగా చేసుకుని వైసీపీ నేతలు, వారి మద్దతుదారులు కర్ణాటక నుంచి మద్యాన్ని తీసుకొచ్చి.. బెల్టు షాపులకు డోర్ డెలివరీ చేస్తున్నారు. ఇక్కడ అధిక ధరలకు (ఇక్కడి ధరలతో పోలిస్తే తక్కువ) విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల రామకుప్పం మండలానికి చెందిన అధికార పార్టీ నేత కారులో కర్ణాటక మద్యం బాక్సులను పోలీసులు పట్టుకున్నారు. చాలా కాలంగా వీరు బెల్టు దుకాణాలకు మద్యం డెలివరీ చేస్తున్నట్లు విచారణలో నిందితులు అంగీకరించారు. అధికార నేతను పోలీసులు రిమాండుకు తరలించారు. ఐదేళ్లలో వి.కోట అర్బన్ స్టేషన్‌లోనే ఏడాదికి 30కిపైగా మద్యం అక్రమ తరలింపు కేసులు నమోదు కావడం గమనార్హం. కార్లతో పాటు ద్విచక్ర వాహనాల్లోనూ తరలిస్తూ పట్టుబడిన వారు కొందరైతే, తప్పించుకున్న వారు మరెందరో?

పోలీసులు సీజ్ చేసిన అక్రమ మద్యం (ఫైల్ ఫోటో)



ఇదీ మందు



పంపకాలు మొదులైనప్పుటినింకా కుప్పంలో అతికార పార్టీ వోల్లు దేవుళ్ల పటాలు పెట్టుకోని తిరగతా వుండారంట. 'మాకే ఓటేస్తామని దేవుడిమింద ప్రెమాణం జెయ్యండి. అనాక కాసులు తీసుకోని ఎల్లండి' అని షరతు పెడ్తావుండారంట. చేసేదే పాపం పని. ఇంగ దేవుడిని గూడా ఈ పాపంలోకి ఎందుకు లాగాల.. అనుకున్న ఓటర్లు శానామంది ప్రెమాణం చెయ్యకుండానే ఒట్టి చేతుల్తో ఎనక్కి ఎల్లిపోతావుండారంట. మిగిలినోల్లు మాత్తరం, 'ఆ.. ఎవురికేస్తే ఏంది? ఆ దేవుడు దిగొచ్చి చూడబోతాడా, లేకపోతే కొట్టబోతాడా?' అనేసి ప్రెమణాలు సేసేసి, కాసులు తీసుకుంటా వుండారంట.

- కుప్పం

'సగం' తంతూలు!

● ఎట్టెట్టా!

'ఈ సగం సగం బతుకులేంట్రా సామీ..' అంటా అధికార పార్టీ కార్యకర్తలు కుమిలిపోతా వుండారు కుప్పంలో. ఎందుకంటే.. ఓటుకు నాలుగు ఎయ్యిలు లెక్కన పక్కా లెక్కగట్టి ఇస్తావుండారు వోల్లు. నిన్నమొన్నటిదాకా అందరికీ అయిదు ఎయ్యిలు తక్కువ కాకుండా పంచతారని తెగ ప్రెచారం జరిగిపొయ్యింది. తీరా మొదులు పెట్టినాక నాలుగు ఎయ్యిలకు దిగింది. 'సరే లేప్పా.. ఎంతో అంత, ఇట్టా పారెయ్యి' అంటా జనం సర్దుకొనే టయానికి, ఆ ఇచ్చేది సగం మందికే అనే ఇసయం బయటపడి రచ్చరచ్చ అయిపోతా వుండాది. ఒగింట్లో ముగ్గురు మొనుసులుంటే మూడు పార్టీలల్ల తిరగతా వుండారాయె. అతికార పార్టీ ఆ ఇంటికి ఎల్లి తమ పార్టీ మనిషికే కాసులు ఇస్తామంటే ఇనడంలేదు మిగిలిన ఇద్దురూ. మొన్నటికిమొన్న కుప్పం మున్సిపాలిటీలో ఇద్దురు అన్నదమ్ములుంటే ఒకరికి కాసులిచ్చారంట. ఆ రొండో మనిషి అగ్గిమీద గుగ్గిలమైపొయ్యి ఆ వొచ్చినవోల్లపై తిరగబడినారంట. ఊరూవాడా ఇదే గొడవలు. ఓటింగు దగ్గర పడే కొందికీ, 'మనోడికి డిపాజిట్టు అయినా దక్కతాదో లేదోన'ని వాల్ల నాయకులకు గుండిల్లో దిగులు పడిపాయె. ఇగ, ప్రెతిపెచ్చ పార్టీ పంచేది, అతికార పార్టీవోల్లు పంచే కాసుల్లో సగమే అయినా గొడవలు లేకుండా జరిగిపోతా వుండాది. ఈల్లు కనాకస్టం 70 నుంచి 80 పర్సంటు ఓటర్లకు పంచతా వుండారంట. 'పాపం.. అతికారంలో లేరు గదా..' అనేసి జనం గూడా ఏమనడం లేదు. సెంద్రబాబును గాకుండా ఇంగెవురిని గెలిపించుకున్నా ఈసారి మనకు పుట్టగతులుండవని, ఆ మిగిలిన మంది గూడా గమ్మున ఉండిపోతా వుండారంట.

- కుప్పం

ఓటు వేయాలంటే 'గుర్తింపు' తప్పనిసరి


● నోట్ దిస్ పాయింట్



పోలింగ్ కేంద్రాల్లో ఓటేయాలంటే ఓటరు స్లిప్పులతో పాటు గుర్తింపు కార్డును ఓటర్లు చూపాలి. ఓటరు గుర్తుంపు కార్డు ఉంటే సరిపోతుంది. లేదంటే పాస్‌పోర్టు, డ్రైవింగ్ లైసెన్సు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లేదా ప్రభుత్వ రంగ సంస్థలు, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఆయా సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు జారీచేసిన ఫోటో గుర్తింపు కార్డులు, బ్యాంకు లేదా పోస్టాఫీసులు జారీ చేసిన పాస్‌బుక్‌లు, పాన్‌కార్డు, కార్మికశాఖ జారీ చేసిన స్మార్ట్ కార్డు, ఉపాధి హామీపథకం జాబ్‌కార్డు, కార్మికశాఖ జారీచేసిన ఆరోగ్య బీమా కార్డు, ఫొటోతో పాటు ఉండే పెన్షన్ డాక్యుమెంట్, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అధికారికంగా జారీచేసే గుర్తింపుకార్డు, ఆధార్ కార్డు, సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్‌మెంట్ మంత్రిత్వ శాఖ జారీచేసిన యూనిక్ డిసేబిలిటీ ఐడీ కార్డులో ఏదో ఒకటి ఉంటే చూపితే చాలు.

- చిత్తూరు కలెక్టరేట్

బాబు మెజారిటీ ఎంత?



నారా చంద్రబాబునాయుడు (టీడీపీ)

● కుప్పంలో ఈ దఫా లక్ష ఓట్ల ఆధిక్యం కోసం టీడీపీ ప్రణాళికలు ● ప్రశాంత నియోజకవర్గంలో ఐదేళ్లుగా వైసీపీ ధ్వంస రచన
● చంద్రబాబు చేసిన అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా చేసే యత్నం ● టీడీపీ కేడర్‌ను కకావికలం చేసే ఎత్తులు
● వందల మంది కార్యకర్తలపై అక్రమ కేసులు ● అంతా మంత్రి పెద్దిరెడ్డి పెత్తనమే ● స్వేచ్ఛ లేని వైసీపీ అభ్యర్థి భరత్

కీలకం

కుప్పం.. పరిచయమే అక్కర్లేని నియోజకవర్గం.. 1989 నుంచి టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబును అప్రతిహతంగా గెలిపిస్తూ వస్తున్నారు. ఈసారి ఇక్కడ ఆయన విజయం గురించి కాకుండా ఆయనకు ప్రజలిచ్చే మెజారిటీ ఎంత అనే అంశంపై చర్చ నడుస్తుండడం విశేషం. గత ఎన్నికల్లో ఆయన మెజారిటీ 30 వేలకు తగ్గడంతో.. ఈసారి లక్ష ఓట్ల ఆధిక్యానికి తక్కువ కాకుండా సాధించేందుకు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో టీడీపీ శ్రేణులు అహర్నిశలు పని చేస్తున్నాయి. గతంలో 2014, 19 ఎన్నికల్లో టీడీపీ అధినేతపై పోటీచేసి ఓడిపోయిన కె.చంద్రమౌళి కుమారుడు భరత్‌ను వైసీపీ బరిలోకి దించింది. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపైనే ఈయన పూర్తిగా ఆధారపడ్డారు. ఏ విషయంలోనూ ఆయనకు స్వేచ్ఛ ఇవ్వకుండా ఆయన్ను ముందుంచి పెద్దిరెడ్డి చక్రం తిప్పుతున్నారు.

డిపాజిట్ సొమ్ము చెల్లించేది ప్రజలే..

చంద్రబాబు ఇప్పటి వరకు ఇక్కడ ఏడుసార్లు విజయం సాధించారు. ఎనిమిదోసారి పోటీ చేస్తున్నారు. ప్రతి ఎన్నికల సమయంలోనూ నామినేషన్ వేసేందుకు ఆయన హాజరవరు. ప్రజలే చందాలేసుకుని మరీ ఆయన నామినేషన్ డిపాజిట్ ఖర్చు భరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి ఆయన సతీమణి భువనేశ్వరి వచ్చి అట్టహాసంగా చంద్రబాబు తరపున నామినేషన్ దాఖలు చేశారు. గతంలో ఎన్నడూ ఎన్నికల ప్రచారంలో పాల్గొనని ఆమె.. ఇప్పుడు కుప్పంపై ప్రత్యేక దృష్టి సారించి విస్తృతంగా పర్యటిస్తున్నారు.

అన్నింటికీ కుప్పమే వేదిక

చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు ప్రతి కార్యక్రమాన్ని, పథకాన్ని కుప్పం వేదికగా ప్రారంభించేవారు. ఇజ్రాయెల్ తరహా వ్యవసాయ విధానాన్ని ఇక్కడి ప్రజలకు పరిచయం చేశారు. బిందు, తుంపర్ల సేద్యానికీ ఇక్కడి నుంచే నాంది పలికారు. తాజాగా ఎన్నికల ప్రచార కార్యక్రమం ప్రజాగళాన్ని కూడా కుప్పం నుంచే ప్రారంభించారు. గతేడాది జనవరిలో లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్రకూ కుప్పమే వేదికైంది. మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కుప్పం చంద్రబాబు రాకముందు బాగా వెనుకబడిన ప్రాంతంగా ఉండేది. ఈ 35 ఏళ్లలో ఆయన కుప్పాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేశారు. అన్ని గ్రామాల్లో తారు రోడ్లు, సీసీ రోడ్లు నిర్మించడంతో పాటు ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కాలేజీలు, గురుకులాలు, ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీలతో ప్రతిష్ఠాత్మక ద్రవిడ విశ్వవిద్యాలయాన్నీ ఇక్కడే నెలకొల్పారు. దీంతో పాటు ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. 'నేను మూడుసార్లు సీఎంగా పనిచేసి ప్రపంచ దేశాలు తిరిగి రాష్ట్రాభివృద్ధికి కృషి చేశానంటే దానికి కుప్పం ప్రజలే కారణం. వారి రుణాన్ని ఎప్పటికీ తీర్చుకోలేను' అని చంద్రబాబు నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటారు.



కేఆర్‌జే భరత్ (వైసీపీ)

ఐదేళ్లుగా వైసీపీ విధ్వంసం..

వైఎస్ సహా గతంలో కాంగ్రెస్ సీఎంలుగా పనిచేసిన వారంతా కుప్పం జోలికి వెళ్లలేదు. చంద్రబాబును ఇబ్బంది పెట్టలేదు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ మంత్రి పెద్దిరెడ్డి కుప్పాన్ని టార్గెట్ చేసి ఈ ఐదేళ్ల పాటు విధ్వంసం సృష్టించారు. ఆయన అండతో శాంతిపురం మండలం 81.ముద్దనపల్లెలో వైసీపీ నేతలు సుమారు 250 ఎకరాల్లో విచ్చలవిడిగా అక్రమ క్వారీలను నిర్వహించి ప్రకృతి సంపదను కొల్లగొట్టారు. 2022 జనవరిలో చంద్రబాబు ఆ ప్రాంతాన్ని పరిశీలించి జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ)కి ఫిర్యాదు చేయడంతో దోపిడీకి అడ్డుకట్ట పడింది. స్థానిక ద్రవిడ విశ్వవిద్యాలయం ప్రాంగణంలోనూ మైనింగ్ చేసి ఛిద్రం చేశారు. నియోజకవర్గంలో చిన్న కుంట, చెరువు కనిపించినా మట్టిని అక్రమంగా తవ్వేశారు. ప్రభుత్వ భూములను కబ్జా చేశారు. కర్ణాటక మద్యం అక్రమ వ్యాపారం ద్వారా నెలకు రూ.కోటి సంపాదించుకుంటున్నారు. కుప్పం గ్రామీణ విద్యుదీకరణ సంస్థ (రెస్కో)లో ఒక్కో ఉద్యోగానికి రూ.10 లక్షలు తీసుకున్నట్లు ఆరోపణలున్నాయి. 2023 జనవరిలో కుప్పంలో చంద్రబాబు పర్యటించకుండా జీవో నంబర్ 1 పేరుతో పోలీసులు అడ్డుకున్నారు. విధి నిర్వహణను అడ్డుకున్నారని 60 మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. కుప్పంలోని అన్న క్యాంటీన్‌ను ధ్వంసం చేశారు. తిరిగి టీడీపీ నాయకులపైనే కేసులు పెట్టారు. 2022 ఆగస్టులో చంద్రబాబు పర్యటించే ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు ఆ పార్టీ జెండాలు కట్టి, టీడీపీ శ్రేణుల్ని రెచ్చగొట్టాయి. పరస్పరం ఘర్షణ జరిగితే 40 మంది టీడీపీ కార్యకర్తలపై కేసులు నమోదు చేశారు. ఇలా నియోజకవర్గంలోని వందల మంది కార్యకర్తలపై కేసులు పెట్టారు. రౌడీషీట్లు తెరిచారు. చివరికి మహిళలపైనా హత్యాయత్నం కేసులు నమోదు చేశారు. చంద్రబాబు చేసిన అభివృద్ధిని కనిపించకుండా చేసేందుకు అనేక రకాలుగా విధ్వంసం చేశారు. కుప్పంలో టీడీపీ శ్రేణులను మానసికంగా దెబ్బ కొట్టేందుకు మంత్రి పెద్దిరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో కనీవినీ ఎరుగని అక్రమాలకు తెరదీశారు. తన నియోజకవర్గం పుంగనూరులో చేసుకున్నట్లు కుప్పంలోనూ అక్రమంగా ఏకగ్రీవాలు చేసుకున్నారు.టీడీపీ నేతలు నామినేషన్లు వేయకుండా.. బెదిరించి దాడులు చేసి అడ్డుకుని.. ఓటుకు ఐదేసి వేలు పంపిణీ చేసి..దొంగ ఓట్లతో కుప్పం మున్సిపాలిటీ సహా మెజారిటీ సర్పంచ్‌లు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు వైసీపీ ఖాతాలో వేశారు. ఈ అరాచకాలు చూసి కుప్పం ప్రజలు బిత్తరపోయారు. వైసీపీకి బుద్ధిచెప్పాలని కృతనిశ్చయంతో ఉన్నారని టీడీపీ వర్గాలు అంటున్నాయి.

చంద్రబాబు బలాలు..

35 ఏళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి.. 3 నెలలకోసారి వచ్చి ప్రజలతో మమేకం కావడం. భార్య భువనేశ్వరి ప్రచారం. స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో బాబును అక్రమంగా అరెస్టు చేసి జైలు పాల్జేయడంపై ప్రజల్లో జగన్ పట్ల ఆగ్రహం.

బలహీనతలు..

టీడీపీ స్థానిక నేతల్లో విభేదాలు.. లోకల్‌గా జరిగే పరిణామాలు చంద్రబాబు వరకు వెళ్లకపోవడం.

భరత్ బలాలు..

వైసీపీ కేడర్.. మంత్రి పెద్దిరెడ్డి అండ..

బలహీనతలు..

ఐదేళ్లుగా వైసీపీ నేతలు సాగించిన విధ్వంసం.. జగన్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత.. స్థానిక నేతలతో సమన్వయం లేకపోవడం.. కొందరినే దగ్గరకు తీసి మిగిలిన వారిని దూరం పెట్టడంతో వర్గాలు తయారు కావడం. స్థానికేతరుడనే ముద్ర.

నియోజకవర్గ స్వరూపం..

(కుప్పం మున్సిపాలిటీ, కుప్పం, గుడుపల్లె, శాంతిపురం, రామకుప్పం మండలాలు)

మొత్తం ఓటర్లు: 2,25,775
పురుషులు: 1,12,510.. మహిళలు: 1,13,247..
ట్రాన్స్‌జెండర్లు: 18

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

చిత్తూరు
జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

నగరిపేట యువత టీడీపీలో చేరిక


టీడీపీలో చేరిన యువతకు కండువాలు కప్పుతున్న భానుప్రకాష్

నగరి మే11: పట్టణ పరిధిలోని ఒకటవ వార్డు నగరిపేటకు చెందిన 20 మంది వైసీపీ యువకులు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భానుప్రకాష్ సమక్షంలో శనివారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో నాయకులు గుణశేఖర్, జ్యోతి, శంకర్ శీనుల ఆధ్వర్యంలో యువత టీడీపీలో చేరారు. నగరి పట్టణంలో రామానుజం చలపతి ఆధ్వర్యంలో 150 మంది తెలుగు మహిళలు పసుపు చీరలు ధరించి పసుపు జెండాలతో వినూత్న ప్రచారం చేశారు. సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేద్దాం అంటూ ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ లత, దూర్వాసులునాయుడు, తెలుగు మహిళలు పాల్గొన్నారు.

విజయపురం : మండలంలోని ఇళ్ళత్తూరు, ఎం.అగరం, కేవీపురం, పన్నూరు, మల్లారెడ్డికండ్రిగ, శ్రీహరిపురం గ్రామాల్లో టీడీపీ నాయకుడు లక్ష్మీపతిరాజు పర్యటించి గాలి భానుప్రకాష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు రమేష్‌రాజు, ప్రధాన కార్యదర్శి బాబుయాదవ్, నాయకులు మునిశేఖర్‌శెట్టి, సుధాకర్‌రాజు, బెంజిమన్ తదితరులు పాల్గొన్నారు.

నింద్ర : ఇరుగువాయి పంచాయితీకి చెందిన పలువురు యువత ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండవా కప్పి పార్టీలోనికి ఆహ్వానించారు.


ర్యాలీగా వెళుతూ ప్రచారం చేస్తున్న తెలుగు మహిళలు

వృద్ధులకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలి

చిత్తూరు కల్చరల్, మే 11: ఈనెల 13న పోలింగ్ కేంద్రాలలో సీనియర్ సిటిజన్స్‌కు ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేయాలని జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎన్. కేశవులు అధికారులను ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఆయన శనివారం ఒక ప్రకటనలో జిల్లా రిటన్నింగ్ అధికారి, కలెక్టర్ షన్మోహన్‌కు విజ్ఞప్తి చేశారు. సీనియర్ సిటిజన్లు ఆరోగ్య పరిస్థితుల కనుగుణంగా ఎక్కువ సేపు క్యూలైన్లలో వేచి ఉండలేరని, వారికి ప్రతి పోలింగ్ కేంద్రంలో ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసి ఓటు హక్కును వినియోగించడానికి సహకరించాలని ఆయన అధికారులను కోరారు

టీడీపీలో పలువురి చేరిక



బంగారుపాళ్యం, మే11: మండలంలోని నలగాంపల్లె పంచాయతీ ఎన్‌పీ నగర్‌కు చెందిన వైసీపీ సాను భూతిపరుడు, వార్డు సభ్యుడు మురళి, అతని అనుచరులైన 10 కుటుంబాలు మండల టీడీపీ అధ్యక్షుడు ఎన్‌పీ జయప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో టీడీపీలో చేరారు. చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. చివరిరోజు ఎన్నికల ప్రచారంలో భాగంగా వెంకటగిరి, బంగారుపాళ్యం, మహాసముద్రం, గుండ్లకట్టమంచి, కుప్పాలపల్లి, మంగళపల్లి, తంబుగానిపల్లె గ్రామాల్లో మండల అధ్యక్షుడు పర్యటించి టీడీపీ అభ్యర్థులైన దగ్గుమళ్ళ ప్రసాదరావు, మురళీమోహన్‌లను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు ఎన్‌పీ జయచంద్రనాయుడు, ఎన్ఆర్ఐ ఎన్‌పీ విక్రమ్, ఎన్‌పీ నవీన్, షీబా స్వామిదాస్, విజయకుమార్, గిరిబాబు సుజాత, కవి, జనార్దన్ గౌడ్, జాకీర్ హుస్సేన్, హేమచంద్ర నాయుడు పాల్గొన్నారు.


మొగిలి వెంకటగిరిలోని రాముడి గుడి వద్ద టీడీపీ నేతల పూజలు

అన్నపూర్ణకు డాక్టరేట్



కార్వేటినగరం, మే 11: కార్వేటినగరం మండలం పాదిరికుప్పం గ్రామానికి చెందిన వెంకటస్వామి, నీలమ్మ దంపతుల కుమార్తె సి.అన్నపూర్ణ తిరుపతి ఎస్వీ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నారు. చరిత్ర విభాగం ప్రొఫెసర్ జి. విజయకుమార్ రెడ్డి పర్యవేక్షణలో ఈమె 'ఎమర్జెన్స్ ఆఫ్ రీజనల్ పార్టీస్ ఇన్ ఇండియా-ఎ కేస్ స్టడీ ఆఫ్ తెలుగుదేశం' అనే అంశంపై పరిశోధక గ్రంధాన్ని ఎస్వీయూకు సమర్పించగా పీహెచ్‌డీ ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం.దామ్లానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

తూగుండ్రంలో కేంద్ర బలగాల కవాతు



గంగాధరనెల్లూరు, మే 11: మండలంలో సోమవారం జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని సూచిస్తూ కేంద్ర మిలటరీ బలగాలు ధైర్యాన్ని కలగజేశారు. గంగాధరనెల్లూరు మండలంలోని తూగుండ్రం గ్రామంలోని బలిజకండ్రిగ-గంగాధరనెల్లూరు ప్రధాన రహదారిలో కేంద్ర మిలటరీ బలగాలతో స్థానిక పోలీసులు కలిసి శనివారం సాయంత్రం కవాతు నిర్వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికలు జరిగే ప్రతి పోలింగ్ కేంద్రపరిధిలో కేంద్ర మిలటరీ బలగాలు పటిష్ఠమైన భద్రత కల్పించామని చెప్పేలా ప్రజలకు ఆత్మస్థైర్యం పెంపొందించారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ రెడ్డెప్ప, పలువురు పోలీసులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు



శ్రీరంగరాజపురం, మే 11: మండలంలోని 49.కొత్తపల్లెమిట్ట లో శనివారం ఎస్ఐ కుళాయప్ప అధ్వర్యంలో తమిళనాడులోని నాగపట్నం ఫైలాపూడి, మాపట్నం పోలీసుల బలగాలతో కవాతు జరిగింది. ప్రజలు ఎన్నికల్లో తమ ఓటును నిర్భయంగా వేయాలని ఎస్ఐ కోరారు.

పేదలకు అన్నదానం



బంగారుపాళ్యం, మే 11: బీపీఎన్‌కే కాంప్లెక్స్ వద్ద శనివారం గుంతూరు పంచాయతీ కొండేటివూరుకు చెందిన శివకుమారుడు సాయి జశ్వంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని పేదలకు భోజనం వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు జయచంద్ర నాయుడు, ఎన్‌పీ నవీన్, జనార్దన్ గౌడ్, హేమచంద్ర నాయుడు, సుదర్శన్ నాయుడు, మాధవ నాయుడు, రమేష్, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంగజాతరకు ఏర్పాట్లు

చిత్తూరు కల్చరల్, మే 11: నగరంలో ఈనెల 14వ తేదీన చిత్తూరు నడివీధి గంగమ్మ జాతర మహోత్సవాల చాటింపునకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఉత్సవ నిర్వాహకులు, పొన్నియమ్మగుడి ఆలయ ధర్మకర్తలు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆలయం ఎదుట చలువ పందిళ్ళు అమ్మవారికి భక్తులు పొంగళ్ళు సమర్పించడానికి పొయ్యిలు, అదే విధంగా 14 నుంచి 22 వరకు పొన్నియమ్మగుడిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు.

చిత్తూరు ప్రజలకు నీరిచ్చే బాధ్యత టీడీపీదే

గురజాల జగన్మోహన్


మాట్లాడుతున్న చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల

చిత్తూరు సిటీ, మే 11 : పార్టీ అధికారంలోకి రాగానే చిత్తూరు ప్రజలు దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని చిత్తూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ హామీ ఇచ్చారు. చిత్తూరు నగరం మురకంబట్టు సర్కిల్ వద్ద శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ హంద్రీ-నీవా, అడవిపల్లి రిజర్వాయర్ పనులు పూర్తిచేస్తే చంద్రబాబుకు మంచిపేరు వస్తుందని ప్రాజెక్టులను వైసీపీ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. చంద్రబాబుకు అభివృద్ధి చేయడం మాత్రమే తెలుసని, సీఎం జగన్‌కు కూలగొట్టడం, నాశనం చేయడం తెలుసన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ఉచితంగా ఇస్తున్న ఇసుకను సీఎం జగన్ సామాన్యుడికి అందకుండా చేశారన్నారు. మద్యపాన నిషేధమని చెప్పి మాటమార్చాడన్నారు. ఇలాంటి ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపి ప్రజల సంక్షేమం కోరే టీడీపీని గెలిపించుకోవాలన్నారు. తనపై నమ్మకంతో చంద్రబాబు చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇచ్చారు. ఆ నమ్మకాన్ని వమ్ముచేయకుండా కష్టపడి పనిచేస్తున్నాను. నియోజకవర్గ ప్రజలు ఓట్లువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గురజాల జగన్మోహన్ కోరారు.



వైసీపీ పాలనలో జిల్లా వందేళ్ళు వెనక్కు వెళ్లింది - మురళీమోహన్

'దేవుడులాంటి చంద్రబాబు రాష్ట్రానికి వరాలిస్తే దుర్మార్గపు వైసీపీ ప్రభుత్వం వంద శాపాలిచ్చింది. దీనివల్ల చిత్తూరు జిల్లా వంద సంవత్సరాలు వెనక్కు వెళ్లింది. రాష్ట్రంలో ఏరోడ్డునడిగినా, ఏ సీసీ రోడ్డు గురించి చూసినా చంద్రబాబు వేసిన రోడ్లే. చిత్తూరు ప్రజల సంక్షేమం గురించి మాట్లాడే అర్హత ఒక్క చంద్రబాబు నాయుడుకే ఉంది. చంద్రబాబుకు మాత్రమే ఓటు అడిగే అర్హత ఉంది. పేదవాళ్ల టీవీ చూడకూడదా, ఫ్రిజ్, మిక్సీ వాడకూడదా ఇవన్నీ వాడితే కరెంట్ బిల్ ఎక్కువ వచ్చిందని రేషన్ కార్డ్ కట్‌చేస్తారు, పింఛన్ కట్‌చేస్తారు ఇదెంతవరకు న్యాయం. వైసీపీ ప్రభుత్వం మళ్ళీ పేదవాళ్ళను తొక్కి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తోంది. నారా చంద్రబాబు ముందుచూపుతో హంద్రీ-నీవా ప్రాజెక్టు తెచ్చారు. కియా మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చారు. రాష్ట్రానికి మంచి భవిష్యత్ రావాలంటే టీడీపీ అభ్యర్థులను గెలిపించాల'ని పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అభ్యర్థించారు.

రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు సీఎం కావాలి : ఆరణి



'రాష్ట్రం బాగుపడాలంటే చంద్ర బాబు సీఎం కావాలి. గత ఐదు సంవత్సరాల అరాచకానికి, అవినీతికి అడ్డుకట్టవేయాల్సిన సమయం వచ్చింది. చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అక్రమవ్యాపారాలు ప్రజలందరికీ తెలుసు. అతనిపై 36 కేసులున్నాయి. అలాంటికి వారికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన సీఎం జగన్ ఇతని కంటే అవినీతి పరుడు, దుర్మార్గుడు, అరాచకుడు, రాక్షసుడు. విజయానంద రెడ్డిని చిత్తుగా ఓడించాలి. ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి మంచివాడు. ఎంపీ అభ్యర్థి విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ఇద్దరినీ భారీ మెజారిటీతో గెలిపించాలి' అని తిరుపతి వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు.

వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదు : దగ్గుమళ్ల

చిత్తూరు సిటీ, మే 11 :వైసీపీ ప్రభుత్వంలో ఆర్థిక పరిస్థితి బాగాలేదు. నిరుద్యోగం ఎక్కువైంది. సమర్థవంతమైన పాలనలేదు. సీఎం జగన్ ప్రవేశపెట్టిన భూయాజమాన్య హక్కు చట్టం చాలా ప్రమాదకరం. వంద సంవత్సరాల క్రితం మన పూర్వీకుల నుంచి సంక్రమించిన వారసత్వ ఆస్తులకు జగన్ ధర నిర్ణయించడం దారుణం. దీనివెనుక భారీ కుట్ర ఉంది. మిగులుభూములను వైసీపీ నేతలు ఆక్రమించుకునేందుకు వేసిన ప్లాన్ ఇది. అలాగే మన పట్టాదారు పాసుపుస్తకంపైన సీఎం జగన్ ఫొటో ఎందుకు వేసుకోవాలి. ఆయన 5 సంవత్సరాలు అధికారంలో ఉంటాడు మన పాసుపుస్తకాలు వంద సంవత్సరాలు మనతో ఉంటాయి. మన ప్రమేయమే లేకుండా మన ఆస్తులు వేరేవారికి మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. మన ఆస్తులను అన్యుల పరంచేయడానికి మనం సిద్ధంగా ఉన్నామా. ఇలాంటివాటికి అడ్డుకట్ట వేయాలంటే నారా చంద్రబాబును సీఎం చేసుకోవడం మనకు ఎంతో అవసరం' అని చిత్తూరు ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు అన్నారు.

చంద్రబాబు ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకమూ అమలులో లేదు : సీఆర్ఆర్

'నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం నేడు అమలులోలేదు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని అటకెక్కాయి. సబ్సిడీ స్కీములు లేవు. చిత్తూరు వైసీపీ ఎమ్మెల్యే ఎర్రచందనం అక్రమ రవాణా, లాటరీ టికెట్ల విక్రయాలు, ఇసుక అక్రమరవాణా వంటి ఆయన చేయని అక్రమ వ్యాపారంలేదు. టీడీపీలో అంతా మంచి నాయకులే ఉన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో నారా చంద్రబాబు నాయుడు సీఎం కావాల్సిన అవసరం ఉంది. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థులను గెలిపించాలి' అని టీడీపీ చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్ కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యేలు ఏఎస్ మనోహర్, సీకే బాబు, పార్టీ తెలుగుమహిళ ఉపాధ్యక్షురాలు వైవీ రాజేశ్వరి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి గురజాల మహాదేవ సందీప్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డీకే శ్రీనివాస్, మాజీ మేయర్ కటారి హేమలత, చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్, జిల్లా తెలుగుమహిళ అధ్యక్షురాలు కార్జాల అరుణ తదితరులు పాల్గొన్నారు.

అరాచక ప్రభుత్వాన్ని సాగనంపుదాం

అన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లాగుంటలో గంగాధరనెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ ప్రచారం



అల్లాగుంటలో డాక్టర్ థామస్ ప్రచారం, ర్యాలీగా వస్తున్న ప్రజలు

కార్వేటినగరం, మే 11: రాష్ట్రంలో అరాచక ప్రభుత్వ స్థానంలో ప్రజా సంక్షేమ ప్రభుత్వం రావడానికి ఓటర్లు ఆలోచించి ఓటు వేయాలని గంగాధరనెల్లూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ అన్నారు. అన్నూరు గ్రామ పంచాయతీ పరిధిలోని అల్లాగుంటలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని మండల టీడీపీ అధ్యక్షుడు చెంగల్‌రాయల్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. డాక్టర్ థామస్ సొంత గ్రామమైన అల్లాగుంట ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అభ్యర్థులను అఖండ విజయంతో గెలిపించాలని డాక్టర్ థామస్ ఓటర్లను కోరారు. అప్పుల ఊబిలో ఉన్న ఆంధ్రప్రదేశ్ బయటపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నారు. జీడీ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేయటానికి తాను రాజకీయాల్లోకి వచ్చానని, రాజకీయాల పేరుతో దోపిడీ చేయడం తన నైజం కాదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు జనార్దన్‌రాజు, ఈశ్వర్, చిరంజీవి, రాంబాబు, బీజేపీ మండల అధ్యక్షుడు రాజశేఖర్, జనసేన పార్టీ సెల్వి పాల్గొన్నారు.

పాలసముద్రం : గంగాధరనెల్లూరు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి డాక్టర్ థామస్, ఎంపీ అభ్యర్థి దగ్గుమళ్ళ ప్రసాదరావు తరపున ఆ పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్ళి ఓట్లు అభ్యర్థించారు. డమ్మీ ఈవీఎంలను ఓటర్లకు చూపిస్తూ సైకిల్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి భీమనేని చిట్టిబాబు నాయుడు, నాయకులు శేఖర్ రాజు, వాసు నాయుడు, జె.విజయ్ కుమార్, ప్రభాకర్ రాజు, కంఠం ప్రతాప్‌నాయుడు, వెంకటేశులు నాయుడు, రవి నాయుడు, వాసు యాదవ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కు వినియోగంపై బైక్ ర్యాలీ



చిత్తూరు, మే 11: ఓట్ల పండగనాడు నగర ఓటర్లందరూ తమ అమూల్యమైన ఓట్లను తప్పకుండా వినియోగించుకోవాలని నగర కమిషనర్, ఏఆర్వో అరుణ పిలుపునిచ్చారు. శనివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటర్లంతా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరుతూ చిత్తూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోమవారం జరిగే పోలింగ్‌లో ఎక్కువ మంది పాల్గొని ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో గత ఎన్నికల్లో పోలింగ్‌శాతం తక్కువగా ఉందని, ఈ ఎన్నికల్లో గరిష్ఠస్థాయిలో పోలింగ్ శాతం నమోదయ్యేలా ఓట్లు వేయాలని ఓటర్లకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏసీ రామకృష్ణుడు, ఏహెచ్‌వో అనిల్‌కుమార్ నాయక్, మేనేజర్ ఉమా మహేశ్వర్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గన్నారు.

ప్రజల భూములను కాజేయడానికే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్


ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ జీవోను దహనం చేస్తున్న మురళీమోహన్ తదితరులు

తవణంపల్లె, మే 11: రాష్ట్రంలో ప్రజల భూములను కాజేయడానికే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిందని పూతలపట్టు నియోజకవర్గం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్ అన్నారు. శనివారం మండలంలోని మైనగుండ్లపల్లె పంచాయతీ పరిధిలోని వినాయకపురంలో ఆయన ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ వలన కలిగే ఇబ్బందుల గురించి ప్రజలకు వివరిస్తూ ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ జీవో ప్రతులను దహనం చేశారు. ప్రజల భూములను కబ్జా చేసేందుకు కుట్ర పూరితంగా ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. రైతుల భూములకు రైతులే యజమానులుగా ఉండాలన్నా, ప్రజలకు రక్షణ ఉండాలన్నా సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు గాలిదిలీప్, నాయకులు మోహన్‌నాయుడు, భాస్కర్, లవకుమార్, కోదండయ్య, తులసీయాదవ్ పాల్గొన్నారు.

పోలింగ్ బూత్‌ల వద్ద ఏర్పాట్లు



నగరి మే11: మే 13న ఎన్నిక లకు పోలింగ్ బూత్‌ల వద్ద సర్వం సిద్ధం చేశారు. క్యూలైన్ల కోసం బారికేడ్లు ఏర్పాటు చేశారు. నగరి నియోజకవర్గంలో 231 పోలింగ్ బూత్‌లలో 202574 మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకోనున్నారు. విజయ పురంలో 29 బూత్‌లలో 22265 మంది, నింద్ర మండలంలో 23 పోలింగ్ బూత్‌లలో 20915 మంది, నగరి పట్టణ 47 బూత్‌లలో 48023 మంది, నగరి మండలంలో 33 బూత్‌లలో 27103 మంది, పుత్తూరు మండలంలో 23 బూత్‌లలో 19250 మంది, పుత్తూరు పట్టణంలో 41 బూత్‌లలో 40020 మంది, వడమాలపేట మండలంలో 31 బూత్‌లలో 24998 మంది ఓటర్లు తమ ఓటుహక్కును మే 13 నవినియోగించుకోనున్నారు.

ఉత్సవ బహుమానం గోవిందా !

చిత్తూరు కల్చరల్, మే 11: స్థానిక కోదండరామాలయంలో గత నెల 14 నుంచి 25 వ తేదీ వరకు శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించిన సంగతి తెల్సిందే. అయితే ఉత్సవాల విజయవంతానికి కృషి చేసిన ఆలయ సిబ్బందికి వారి స్థాయిననుసరించి రూ. 2వేల నుంచి రూ. 5 వేల వరకు ఉత్సవ బహుమానం అందజేయడం రివాజు. అయితే ఈ సంవత్సరం ఉత్సవాలు ముగిసి 17 రోజులు అవుతున్నా ఇప్పటివరకు సిబ్బందికి ఉత్సవ బహుమానం అందకపోవడం వారిని ఆవేదనకు గురిచేస్తోంది. ప్రతి సంవత్సరం ఉత్సవాలు ముగిసిన మరునాడే ఉత్సవాల్లో విశిష్ట సేవలందించిన సిబ్బందికి నగదు బహుమానంతోపాటు సత్కరించే వారని, అయితే ఇప్పటి వరకు ఆలయ ఈవో కానీ, దేవదాయశాఖ అధికారులు కానీ ఆ ఊసెత్తకపోవడం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి స్వామి ఉత్సవాల్లో విశిష్ట సేవలందించిన సిబ్బందికి స్వామివారి ప్రసాదంతో పాటు ఉత్సవ బహుమానం అందజేయాలని కోరుతున్నారు.

ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం



సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను చూపుతున్న నేతలు

చిత్తూరు సిటీ, మే 11 : ఎస్సీ ఎస్టీల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమని రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు ఈటె స్వామిదాస్ అన్నారు. శనివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకంగా చేసిందేమీలేదన్నారు. ఎస్సీ , ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా వైసీపీ ప్రభుతత్వం పక్కదారి పట్టించిందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఎస్సీ, ఎస్టీలపై ఉందన్నారు. కార్యక్రమంలో నేతలు మేషాక్, థామస్, శామ్ స్వరూప్, కరుణాకరణ్, మోన్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

గో సంరక్షణ ట్రస్టుకు రూ.లక్ష విరాళం


విరాళం అందిస్తున్న నరేష్‌కుమార్

ఐరాల(కాణిపాకం), మే 11 : కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం నిర్వహిస్తున్న గో సంరక్షణ ట్రస్టుకు బెంగళూరుకు చెందిన నరేష్‌కుమార్ శనివారం రూ.1,00,116 విరాళంగా అందించారు. దాతకు ఆలయాధికారులు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ విష్ణేష్ తదితరులు పాల్గొన్నారు.

వరసిద్ధుడి సేవలో కర్ణాటక, మధ్యప్రదేశ్ న్యాయమూర్తులు


జస్టిస్ ఇంద్రేష్, జస్టిస్ వెంకటరమణకు జ్ఞాపిక అందిస్తున్న ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి

ఐరాల (కాణిపాకం), మే 11: కాణిపాక వరసిద్ధుడిని శనివారం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈఎస్.ఇంద్రేష్, మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటరమణ దర్శించుకున్నారు. వారికి ఆలయాధికారులు స్వామి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం ఆశీర్వాద మండపంలో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. ఏఈవో విద్యాసాగర్‌రెడ్డి, ఆలయ సూపరింటెండెంట్ కోదండపాణి, ఆలయ ఇన్‌స్పెక్టర్ విష్ణేష్ పాల్గొన్నారు.

వరసిద్ధుడి ఆలయంలో రద్దీ


స్వామి దర్శనార్థం క్యూలో వేచి ఉన్న భక్తులు

ఐరాల(కాణిపాకం), మే 11 : కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుంచి ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో క్యూలన్నీ పూర్తిగా నిండిపోయాయి. స్వామి దర్శనానికి నాలుగు గంటల సమయం పట్టింది. క్యూలో భక్తులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ఆలయాధికారులు ఏర్పాట్లు చేశారు.

రానున్న రెండు రోజులు కీలకం : కలెక్టర్


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ షన్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, మే 11: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆది, సోమవారాలు చాలా కీలకమని, ఉత్తమ పనితీరు కనబరచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ ఎన్నికల సిబ్బందికి సూచించారు. శనివారం చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో, జేసీ శ్రీనివాసులుతో కలిసి ఆయన కమాండ్ కంట్రోల్ రూంను పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ కంట్రోల్ రూంలో విధులు నిర్వర్తిస్తున్న నోడల్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. సీ-విజిల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందించాలని సూచించారు. డీఆర్వో పుల్లయ్య, కలెక్టరేట్ ఏవో వెంకటేశ్వర్లు వారి వెంట ఉన్నారు.

ఎన్నికల సిబ్బంది కోసం 200 ఆర్టీసీ బస్సులు

పోలింగ్ ప్రక్రియకు హాజరయ్యే ఎన్నికల సిబ్బంది సౌకర్యార్థం 200 ఆర్టీసీ బస్సులను కేటాయించినట్లు కలెక్టర్ షన్మోహన్ తెలిపారు. ఆదివారం ఉదయం 2నుంచి, సోమవారం రాత్రి 9 గంటల నుంచి ఆయా రూట్లలో బస్సులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.

తిరుపతి-కాట్పాడి మధ్య విల్లుపురం ఎక్స్‌ప్రెస్ రద్దు

తిరుపతి(సెంట్రల్), మే 11: తిరుపతి - విల్లుపురం మధ్య నడుస్తున్న ఎక్స్‌ప్రెస్ రైలు (16853-16854)ను ఈ నెల 14 నుంచి 31వ తేదీ వరకు కాట్పాడి - తిరుపతిల మధ్య రాకపోకలను రద్దు చేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. తిరుపతి రైల్వే స్టేషన్‌లో నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయడానికి తాత్కాలికంగా రద్దు చేశామని అధికారులు తెలిపారు. ఈ అసౌకర్యాన్ని ప్రయాణికులు గుర్తించాలని వారు విజ్ఞప్తి చేశారు.

కోదండరామాలయంలో పుష్పయాగానికి అంకురార్పణ

తిరుపతి (కల్చరల్), మే 11: తిరుపతి కోదండరామాలయంలో ఆదివారం జరిగే పుష్పయాగానికి శనివారం సాయంత్రం అంకురార్పణ జరిగింది. ఉదయం 9 గంటలకు ఆచార్య రుత్విక్ వరణం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు సేనాపతి ఉత్సవం, 7 గంటలకు మేదినీ పూజ, మత్స్యంగ్రహణం, అంకురార్పణ జరిగింది. మే 12 ఆదివారం ఉదయం 10 గంటలకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 4నుంచి 6 గంటల మధ్య పుష్పయాగం నిర్వహిస్తారు. వేడుకలో గృహస్తులు ఇద్దరు రూ.వేయి టికెట్టుకొని పాల్గొనవచ్చు.

విజయం మనదే!

- అప్రమత్తంగా ఉండండి
- 90 శాతం పోలింగ్ కావాలి
- ఓటర్లకు వైసీపీ అరాచకాలు గుర్తు చేయండి
- కుప్పం టీడీపీ శ్రేణులకు చంద్రబాబు దిశానిర్దేశం

కుప్పం, మే 11: 'ఏమాత్రమూ అజాగ్రత్తగా ఉండొద్దు. పోలింగ్ బూత్ దాకా ఓటరును రప్పించి ఓటేయించే బాధ్యత మీరు తీసుకోండి. విజయం మనదే. అధికారంలోకి వచ్చాక ప్రజలకేం కావాలో, మీకేం చేయాలో అన్నీ చూసుకునే బాధ్యత నాది.' అంటూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు కుప్పం నియోజకవర్గ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. పోలింగు నిర్వహణ గురించి, పార్టీ శ్రేణులు అనుసరించాల్సిన విధానం గురించి ఆయన శనివారం సాయంత్రం తిరుపతి నుంచి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా నిర్దేశించారు. 'ఐదేళ్లపాటు ఎన్నో అవమానాలు భరించాం. నా నియోజకవర్గంలో నా మనుషులపైనా, నా ప్రజలపైనా ఎన్నో అరాచరాలు చేశారు ఈ వైసీపీ నాయకులు. పాపాల పెద్దిరెడ్డి శాంతిభద్రతలకు విఘాతం కలిగించారు. ప్రజలపై దాడులు, దౌర్జన్యాలు, మైనింగ్ ఇసుక దోపిడీలు యథేచ్ఛగా సాగాయి. వీటన్నింటికీ విరుగు ఈ ఎన్నికలు. రాబోయేది మన ప్రభుత్వమే. ధైర్యంగా ఉండండి. పోలింగ్ బూత్‌లను కాపలా కాయండి. అధికారులు, ప్రభుత్వ ఉద్యోగుల్లో కూడా ఇప్పుడు చాలా మార్పు కనిపిస్తోంది. ఎన్డీయే కూటమితో సహా మనకు అన్నీ కలసి వచ్చాయి. మీరు చేయాల్సింది ఒకటే. ప్రతి ఓటరునూ కలవండి. వైసీపీ అరాచకాలను గుర్తు చేయండి. టీడీపీకే ఎందుకు ఓటేయాలో, మన పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే వారికి జరిగే మేలు ఏమిటో వివరించండి. ఓటరును బూత్ దాకా తీసుకొచ్చి ఓటేయించే బాధ్యత మీరు తీసుకోండి. మన నియోజకవర్గంలో 90 శాతం పోలింగ్ జరగాలి. లక్ష ఓట్ల మెజారిటీ లక్ష్యాన్ని చేరుకోవాలి. అధికారంలోకి వచ్చాక ఏ ఒక్కరినీ వొదిలిపెట్టే ప్రసక్తే లేదు. మీరు మరచిపోయినా, నేను మరచిపోలేదు. ఈ పాపాల పెద్దిరెడ్డి బయటకు రావాలంటే భయపడాలి. వైసీపీ దుర్మార్గులను ఏం చేయాలో, ఎలాంటి పనిష్మెంట్ ఇవ్వాలో నాకు తెలుసు. ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి, కార్యకర్తల సంక్షేమం జమిలిగా అమలు చేస్తాను. దేనికి ఏం చేయాలో నాకిప్పటికే స్పష్టత వచ్చింది. పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ ఫలితం దక్కుతుంది. కార్యకర్తల్ని చూసుకునే బాధ్యత నాది. ఇక మిగిలింది ఒక్కరోజే కష్టపడండి. ఫలితం అద్భుతంగా ఉంటుంది. పోలింగ్ సందర్భంగా ఎక్కడ అవాంతరం జరిగినా వెంటనే నా దృష్టికి తెండి. కేంద్ర ఎన్నికల కమిషన్‌తో మాట్లాడి తప్పు జరిగి ఉంటే చర్యలు తీసుకునేలా చూస్తాను. బెస్టాఫ్ లక్.' అని చంద్రబాబు ముగించారు.

మీ ఓటు.. మీ స్వరం

తప్పనిసరిగా ఓటేద్దాం



ఎన్నికల పరిశీలకులతో మాట్లాడుతున్న కలెక్టర్ షన్మోహన్

చిత్తూరు కలెక్టరేట్, మే 11: ఈనెల 13వ తేదీ జరగనున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని స్వరం వినిపించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షన్మోహన్ కోరారు. జిల్లావ్యాప్తంగా 1,772 పోలింగ్ కేంద్రాల్లో 15,63,911 మంది ఓటర్లు ఉన్నారని వెల్లడించారు. శనివారం కలెక్టరేట్‌లోని మీటింగ్ హాలులో ఎన్నికల పరిశీలకులతో కలసి ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న సిబ్బంది ర్యాండమైజేషన్ మూడో విడత ప్రక్రియ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రచారం ముగిసిందన్నారు. ఆ తర్వాత నుంచి 144 సెక్షన్ అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. 5-6 మందితో ఇంటింటి ప్రచారం చేసుకోవచ్చన్నారు. బయటి జిల్లాల వారు ఉండొద్దని ఆదేశించారు. రాజకీయ నేతలు ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఓటరు స్లిప్‌తోపాటు ప్రభుత్వం సూచించిన ఏదైనా గుర్తింపు కార్డు చూపించి ఓటు వేయాలని సూచించారు. సిబ్బంది ఆదివారం ఉదయం 7 గంటలకు వారికి కేటాయించిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఎన్నికల పరిశీలకులు కైలాష్ వాంఖ్డే, షాదిక్ అలామ్, శంకర్ ప్రసాద్ శర్మ, డీఆర్వో పుల్లయ్య, మ్యాన్‌పవర్ మేనేజ్‌మెంట్ మోడల్ అధికారి శివయ్య, రాజకీయ పార్టీల ప్రతినిధులు సురేంద్రకుమార్ (టీడీపీ), అట్లూరి శ్రీనివాస్ (బీజేపీ), ఉదయ్‌కుమార్ (వైసీపీ) తదితరులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటేయండి : ఎస్పీ

చిత్తూరు, మే 11: ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ మణికంఠ చందోలు కోరారు. సోమవారం పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు అందరూ సహకరించాలని పేర్కొన్నారు. పార్టీ కార్యకర్తలకు బ్యాడ్జీలు లేదా గుర్తింపు కార్డులు ఇవ్వాలని తెలిపారు. ఓటర్ల స్లిప్పులు తెల్లకాగితంపై ఉండాలని, వాటిపై ఎలాంటి గుర్తులు, అభ్యర్థి పేరు, పార్టీ పేరు ఉండకూడదని సూచించారు. పోటీలోని అభ్యర్థి తన శిబిరం వద్ద పోస్టర్లు, జెండాలు, గుర్తులు లాంటి ప్రచార వస్తువులను ప్రదర్శించరాదని పేర్కొన్నారు. వాహనాలకు సంబంధించి విధించిన నియమ నిబంధనలకు కట్టుబడి ఉండాలని కోరారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

రుయా నేత్ర నిధికి కళ్లు దానం


మృతురాలి కళ్లను దానం చేస్తూ కుటుంబ సభ్యులు అందజేస్తున్న అంగీకార పత్రం

తిరుపతి(వైద్యం), మే 11: గుండెపోటుకు గురైన మహిళ రుయాస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడంతో ఆమె కళ్లను అదే ఆస్పత్రిలోని నేత్ర నిధికి శనివారం మృతురాలి కుటుంబ సభ్యులు దానం చేశారు. తొండవాడకు చెందిన సి.కోమలవల్లి(40) గుండెపోటు కారణంగా రుయాస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతిచెందారు. విషయం తెలుసుకున్న నేత్ర నిధి విభాగాధిపతి డాక్టర్ చలపతిరెడ్డి మృతురాలి కుటుంబ సభ్యులను కలిసి నేత్రదానం గురించి అవగాహన కల్పించారు. ఈ క్రమంలో మృతురాలి కుమార్తె భార్గవి, కుమారుడు భరద్వాజ్ తమ తల్లి కళ్లను దానం చేసేందుకు అంగీకరించారు. దీంతో మృతురాలి కళ్లను సేకరించి రుయాస్పత్రిలోని నేత్ర నిధిలో భద్రపరిచారు. తీరని దుఃఖంలోనూ తమ తల్లి కళ్లను దానం చేసేందుకు ముందుకు వచ్చిన వారిని సూపరింటెండెంట్ రవిప్రభు అభినందించారు. ఇలా మృతిచెందిన వారి అవయవాలను దానం చేసేందుకు ముందుకు వస్తే వాటితో మరొకరికి జీవితం ప్రసాదించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేత్ర నిధి టెక్నీషియన్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం నిల్వ ఉంచిన వైసీపీ నేతపై కేసు నమోదు

వి.కోట, మే 11: మద్యం నిల్వ ఉంచినందుకు మండలంలోని క్షీరసాగరానికి చెందిన వైసీపీ నేత జయరామిరెడ్డిపై వి.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. మల్బరీ షెడ్డులో 12 కేసుల కర్ణాటక మద్యం దాచి ఉంచగా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ లక్ష్మీప్రసన్న పట్టుకున్న విషయం విదితమే. ఆమె ఫిర్యాదు మేరకు జయరామిరెడ్డిపై వి.కోట పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, శనివారం వైసీపీ నిర్వహించిన ర్యాలీకి కార్యకర్తలతోపాటు ప్రజలు తరలివెళ్లాలని ఆయన బెదిరింపులకు పాల్పడ్డాడని పోలీసులకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో ఆయన అజ్ఞాతంలోకి వెళ్లారు.

మద్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్టు

వి.కోట నుంచి అక్రమంగా మద్యం తరలిస్తున్న చిన్నశ్యామకు చెందిన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఈబీ అధికారులు తెలిపారు. దాసార్లపల్లె నుంచి గోనుమాకులపల్లెకు ద్విచక్ర వాహనాల్లో మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరు వైసీపీకి చెందిన వారిగా గుర్తించారు. కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

టీడీపీని గెలిపిద్దాం...అభివృద్ధి సాధిద్దాం

సినీ హీరో నారా రోహిత్


స్వామిని దర్శించుకున్న నారా రోహిత్

ఐరాల(కాణిపాకం), మే 11: ఈ ఎన్నికలలో అందరం సైకిల్ గుర్తుపై ఓటు వేసి టీడీపీ అభ్యర్థులను గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుదామని సినీ హీరో నారా రోహిత్ అన్నారు. శనివారం ఆయన, మరో నటుడు రఘుతో కలిసి కాణిపాక వరసిద్ధుడిని దర్శించుకున్నారు. టీడీపీ మండల నాయకులు స్వాగతం పలికి, దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం వేదాశీర్వాద మండపంలో ఆశీర్వదించి స్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, జ్ఞాపిక అందించారు. ఆలయం వెలుపల ఆయన మాట్లాడుతూ ఈ ఐదేళ్లలో రాష్ట్రం 20ఏళ్లు వెనక్కు వెళ్లిందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటును వజ్రాయుధంలా వినియోగించి, టీడీపీకి పట్టంకట్టాలన్నారు. పూతలపట్టు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మురళీమోహన్, టీడీపీ నాయకులు ఎంఎస్.చౌదరి, మధుసూదన్‌రావు, ప్రణీత్‌చౌదరి వారి వెంట ఉన్నారు.

బంగారు తిరుచ్చి వాహనంపై దర్శనమిచ్చిన కల్యాణ వెంకన్న


బంగారు తిరుచ్చిపై ఉభయదేవేరులతో దర్శనమిస్తున్న కల్యాణ వెంకన్న

చంద్రగిరి, మే 11: శ్రీనివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ నాలుగు మాడ వీధుల్లో శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. వారోత్సవాల సందర్భంగా సాయంత్రం స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఊంజల్ సేవను కన్నులపండువగా నిర్వహించారు. ఈకార్యక్రమాల్లో ఆలయ ప్రత్యేక డిప్యూటీ ఈవో వరలక్ష్మి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు వెంకటస్వామి, మునిచెంగల్రాయులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, అర్చకులు బాలాజీరంగాచార్యులు, శేషాద్రిచార్యులు, నారాయణాచార్యులు, పార్థసారథి, జమేదర్ చిరంజీవి, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారం ముగించి...శ్రీవారిని సేవించి



శ్రీవారి ఆలయం బయట భక్తులకు బాబు పలకరింపు

చిత్తూరులో శనివారం సాయంత్రం ఎన్నికల ప్రచారం ముగించిన టీడీపీ అధినేత చంద్రబాబు రాత్రి తిరుమల వెళ్లి శ్రీవారిని దర్శించుకున్నారు. వైకుంఠం క్యూకాంప్లెక్సు గుండా ఆలయానికి చేరుకున్న ఆయన మహా లఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకున్నారు.

చిత్తూరులో భారీ వర్షం




జీడీనెల్లూరులో నేల కూలిన షామియాన

చిత్తూరు, మే 11: నగరంలో శనివారం భారీ వర్షం కురిసింది. సాయంత్రం 5.30గంటల నుంచి దాదాపు గంటపాటు ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాల్లో మోకాల్లోతు నీరు చేరింది. డ్రైనేజీలు పొంగిపొర్లాయి. సాయంత్రం చంద్రబాబు సభకు హాజరైన జనమంతా వర్షంలో తడిచిముద్దయ్యారు. వీధి వ్యాపారులకు కొంత నష్టం ఏర్పడింది.

గంగాధరనెల్లూరులో..

గంగాధరనెల్లూరు : గంగాధరనెల్లూరులో ఉదయం 8 నుంచి సాయంత్రం 4గంటల వరకు ఎండతీవ్రతతో ప్రజలు అల్లాడిపోయారు. సాయంత్రం 4.10 గంటల సమయంలో ఉరుములు, ఈదురుగాలులతో కూడిన వర్షం ప్రారంభమై, సుమారు గంటపాటు కురిసింది. వర్షం కారణంగా వేడి వాతావరణం నుంచి కొంతమేర ఉపశమనం లభించింది. ఎన్నికల డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాటు చేసిన షామియానాలు తడిసి ముద్దయ్యాయి. ఈదురుగాలులకు నాలుగుచోట్ల షామియానాలు పడిపోయాయి.